302815

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
(కొత్త కథికతో, వ్యంగ్య చిత్రాలతో, రాజకీయ వార్తలతో వెలువడుతున్నది
ఆదివారం తప్పక చదువుకున్నారా?)

ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESOI HARAKA K. NAGESWARA RAO సంపుటం 54.

విజయవాడ, శుక్రవారం 7.7.1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు; 12 పైసలు

కె. వోర్ గారి ఆయుర్వేది
మీవోభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

"దేశంలో ఆహారస్థితి అతిక్లిష్టం:" ముఖ్యమంత్రుల సభలో ప్రధాని హెచ్చరిక

రాష్ట్రాల సహకారానికి అభ్యర్థన: సమైక్యంతో అధికోత్పత్తికి విజ్ఞప్తి

ఢిల్లీలో ముఖ్యమంత్రుల, వ్యవసాయమంత్రుల సమాలోచనలు ప్రారంభం

భూసంస్కరణలు, మైనర్ ఇరిగేషన్‌లపట్ల శ్రద్ధ చూపాలని జగజీవనరాం అభ్యర్థన

న్యూఢిల్లి, జులై 6:

అతి క్లిష్టంగావున్న ఆహారసమస్యను పరిష్కరించడానికి, కేంద్రప్రభుత్వంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహకరించాలని, నేడిక్కడ ఏర్పాటయిన ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

రెండు రోజులపాటు జరిగే ఈసమావేశానికి ముఖ్యమంత్రులతోపాటు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు కూడా హాజరైనారు.

కేంద్రం తన బాధ్యతలను నిర్వర్తించడానికి సిద్ధంగావున్నదని, దేశం ఎదుర్కొంటున్న ఆహార, అతితర సమస్యలను పరిష్కరించేందుకు సమష్టి కృషి జరపడంలో రాష్ట్రాలు తమ పూర్తి సహకారం అందజేయాలని ఆమె అభ్యర్థించారు.

ఇతర విషయాలలో అభిప్రాయభేదాలు వున్నప్పటికి కొన్ని మౌలిక సమస్యలపై రాష్ట్రాల సహకారం అవసరమని ఆమె పక్కాణించారు.

ప్రధానమంత్రి తమ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

రాష్ట్రప్రభుత్వాలు చేసే విమర్శలు స్వీకరిస్తాను కాని జాతీయప్రయోజనాలు జాతీయ సమైక్యతను ముందుకు తీసుకుపోయే మౌలిక సూత్రాల విషయంలో కేంద్రం రాష్ట్రాల మధ్య తప్పకుండా ఏకాభిప్రాయం వుండాలి.

మనలో ఒకరి కొకరి ఆలోచనా రీతిలో భేదం కలదన్న వాస్తవం నాకు పూర్తిగా తెలుసు, అన్ని పద్ధతులలోను మనం ఏకీభవించే అవకాశం లేదనికూడా నాకు తెలుసు. మనం సాధించవలసిన లక్ష్యాల విషయంలో కూడా భిన్నాభిప్రాయాలు కలవన్న సంగతి తెలుసును. కాని భారత ప్రజల సంక్షేమం కోసం, తురాక్రమణను ప్రతిఘటించేందుకు గాను దేశాన్ని పటిష్టం చేయాలన్న విషయంలోను, మనం అంగీకారానికి రాగలమని భావిస్తున్నాను.

"ప్రాంతీయ దురభిమానాలు పెరగడం శోచనీయం. వీటితో సమస్యలు కొన్ని వుంటే వుండవచ్చు కాని ఈ దోరణి పెచ్చరిల్లితే మా త్రం దక్యతకు విఘాతం కలుగుతుంది. దేశం బలహీనపడని విధంగా నివారించ కార్యక్రమాలు అమలు పరచడం ముఖ్యం."

కేంద్ర, రాష్ట్ర సంబంధాలు

కేంద్ర, రాష్ట్రాల సంబంధాలను ప్రస్తావించి ఆమె ఇలా అన్నారు.

"రాష్ట్రాలలోనే కాంగ్రెసు, కాంగ్రెసేతర రాష్ట్రాలమధ్య ఇటీవల ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఒకరి ప్రయోజనాలు మరొకరి ప్రయోజనాలతో కలవక పోవడం సహజమే. రాష్ట్రాల మధ్య నదీజల సమస్యలు ప్రాజెక్టులు నీటివనరుల పంపిణీకి సంబంధించిన సమస్యలు వున్నాయి. ఈ చిక్కులు ఎప్పుడూ వుండేవే. ఇవి ముందు కూడా వుండాయి. అయితే ఈ విభేదాలు కొన్ని సందర్భాలలో ఎక్కువగా మరికొన్ని సందర్భాలలో తక్కువగాను ఉండాయి. కాని మనం మన సమస్యలను సమన్వయ కృషిద్వారా పరిష్కరించుకోవాలి.

"రాష్ట్రాలమధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని మీలో ఒకరు ఇంతకు ముందే సూచించారు. ఈ విషయాన్ని ఇది వరకే పరిశీలనా సంస్థకు నివేదించాము. కేంద్ర రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి, సంబంధాలకు సంబంధించిన సూచనలను ఈ సమయం త్వరలో మీముందుంచి ఆశిస్తున్నాను.

"ఇతర దేశాలపై ఎక్కువగా ఆధారపడితే అనేక చిక్కులు ఎదురవుతాయి. అందుచేత మనం స్వయంకృషి అలవరచుకోవాలి. అధికోత్పత్తి, సమర్థంగా ధాన్యాల స్టోర్స్ మెంటు జరిపితే ఇతర దేశాలపై ఆధారపడే దుస్థితి తొలగిపోతుంది.

క్షామప్రాంతాల పరిస్థితి

"దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు అమలుపరచడంలో అనేక చిక్కులు ఎదురవుతున్నవి. ఎన్ని చిక్కులున్నా ఆకలి చావులకు లోనుకాకుండా ఆ ప్రాంతాల ప్రజలకు సహాయాన్ని అందించాలి.

"కేంద్ర, రాష్ట్రాలమధ్య ఏ విభేదాలున్నా వాటిని క్రమంగా తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం తన పాత్ర నిర్వహిస్తుందని, ఏ ప్రభుత్వమున్నా అన్ని రాష్ట్రాలకు కేంద్రం సహాయం కొనసాగిస్తుందని హామీ యిస్తు

(మిగతా 4 వ పేజీలో)



రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ కెనడా పర్యటననుంచి జూన్ 3 న ఢిల్లీకి రాగానే విమానాశ్రయంలో కేంద్ర మంత్రులు పరసగా శ్రీయుతులు చాగ్లా, ప్రధాని ఇందిరాగాంధి, జగజ్జీవనరాం, స్వర్ణసింగ్ ప్రభృతులు స్వాగతం చెప్పినప్పటి దృశ్యం.

సబ్సిడీ బాపుల తత్వకం

1968 జూన్ వరకు వ్యవధి పొడిగింపు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 6: 1962—63 లో సబ్సిడీ పంజూరు అయిన బావులు త్రవ్వకానికి వ్యవధిని 1968 జూన్‌వరకు పొడిగించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీయుతులు సి. జంగారెడ్డి, జి. శివయ్య ప్రభృతుల సవరణ తీర్మానంమీద రెవెన్యూ మంత్రి ఒక ప్రకటన చేస్తూ, ఈ ఏడాది శిస్తుల వసూలు వాయిదా కారణంగా, అప్పు బకాయిలను మాత్రమే ప్రభుత్వం వసూలు చేస్తున్నదని అన్నారు.

బావుల త్రవ్వకానికి, పొలాల మరమ్మతుకు అప్పులు ఇవ్వడం జరిగింది. అప్పు బకాయిల వసూలు కూడా ఒకటి రెండు సంవత్సరాలు వాయిదా వేయాలని శ్రీ జంగారెడ్డి, శ్రీ శివయ్య కోరారు.

—:o:—

ఫారెస్టు వాచర్ల డి. ఎ. పెంపు

మంత్రి చెంచు రామావాయుడు వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6: ఫారెస్టు వాచర్ల కరవుభత్యంలో నెలకు తొమ్మిది రూపాయలు చొప్పున తాత్కాలిక పెంపుదలను మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అటవీ శాఖమంత్రి శ్రీ ఎన్. చెంచురామాయుడు శాసనసభలో చెప్పారు. ఇది 1—4—1967 నుంచి వర్తిస్తుంది.

ఫారెస్టు వాచర్ల సర్వీసు క్రమబద్ధం చేసే సమస్యను ప్రభుత్వం పరిశీలనలోగలదని శ్రీ పి. సుబ్బయ్య ప్రశ్నకు సమాధానంచెబుతూ మంత్రి అన్నారు.

మంత్రి రామస్వామిపై అసెంబ్లీలో ఆరోపణలు

సంస్థానాధీశుల భరణాల రద్దం ముఖ్యమంత్రి సుముఖత

అధికారాన్ని దుర్వినియోగం చేసినటు డెమోక్రటిక్ ఫ్రంట్ సభ్యుని విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 6:

పంచాయతీరాజ్, మునిసిపల్ పరిపాలన పద్దులపై నేడు రాష్ట్రశాసనసభలో జరిగిన చర్చలో పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ తోలరామస్వామిపై అధికార దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.

డెమోక్రాటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీముద్రగడ వీరభద్రరావు చర్చలో పాల్గొంటూ పంచాయతీరాజ్య శాఖా మంత్రి తన శాఖను తన హోదాను వ్యక్తిగత ప్రయోజనాలకు, కుటుంబ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటున్నారని ఆరోపించారు.

మంత్రి తన ఆరోపణలను ఖండించాలని లేదా న్యాయ దర్యాప్తుకు అంగీకరించాలని ఆయన కోరారు. తాను చేసిన ఆరోపణలు రుజువు కాక పోయినట్లయితే శాసన సభ్యత్వానికి రాజీనామా చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.

శ్రీ వీరభద్రరావు పై ఆరోపణ చేసిన సమయంలో శ్రీ రామస్వామి సభలో లేరు. మంత్రి గైరు హాజరు గురించి పలువురు ప్రతిపక్ష సభ్యులు ఫిర్యాదు చేశారు.

శ్రీ వీరభద్రరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంత్రి తూర్పు గోదావరి జిల్లాలో ప్రతినెలా మూడునాలుగుసార్లు క్యాంపు చేస్తున్నారని, ఆయన సోదరులు కూడా మంత్రులు లాగా వ్యవహరిస్తూ అధికారులకే హుకుంలు జారీ చేస్తున్నారని అన్నారు.

శంఖవరం సమితి అధ్యక్షుడు మంత్రి గారి ప్రత్యర్థి వర్గానికి చెందిన వాడని, కొందరు ఉపాధ్యాయులు పరస్పరం బదిలీలకు దరఖాస్తు చేసుకొన్నప్పుడు బి. డి. వో. బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారి బదిలీలకు అనుమతిస్తూ ఉత్తర్వు చేశారని ఆయన చెప్పారు.

అయితే సమితి అధ్యక్షుని చిన్న చూపు చూడడానికి అగౌరవపరచడానికి ప్రయత్నంగా మంత్రి పోను ద్వారా బదిలీ ఉత్తర్వుల నిలుపుదలను ఆదేశించారని, ఈబదిలీలుత్రిప్రమాణికమని పేర్కొంటూ సమితి అధ్యక్షుని ఉత్తరువుపై తగుచర్య తీసుకోవలసిందిగా బి. డి. వో.కు ఉత్తర్వు చేశారని ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు దానిపై హైకోర్టు వెళ్లి రిట్ వేసి స్టే ఉత్తర్వును తెచ్చుకొన్నారని ఆయన అన్నారు.

మంత్రి మూడుసార్లు తంతి ఉత్తర్వుల ద్వారా ఏలేశ్వరం మార్కెట్ల వేలంలో జోక్యం చేసుకొన్నారని తన దగ్గరి బంధువులకు బస్సు రూట్లు పర్మిట్లు లెప్పించారని కూడా ఆయన ఆరోపించారు.

విజయవాడకు బియ్యం సప్లయి సమస్యలు

స్వయంగావచ్చి పరిశీలించడానికి అసెంబ్లీలో రెవెన్యూమంత్రి రాజు హామీ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి") హైదరాబాదు, జూలై 6:

విజయవాడలో బియ్యం సప్లయి పరిస్థితిని గురించి తెలుసుకొనడానికిగాను, తాను స్వయంగా అక్కడికివెళ్ళి, సంగతులు తెలుసుకొనగలనని రెవెన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో హామీ ఇచ్చారు.

డాక్టర్ టి. వి. ఎస్. పశుపతిరావు (కాంగ్రెస్) విజయవాడ ప్రజలకు బియ్యం సమంగా దొరకడం లేదని, బ్లాక్‌మార్కెట్ హెచ్చుగా కలదని ఫిర్యాదు చేయగా రెవెన్యూ మంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో ఈ హామీ ఇచ్చారు.

అంతకుముందు శ్రీ ఎన్. జగన్నాథం ప్రభృతుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ జిల్లా కలక్టర్లను అవసరమైనప్పుడు పెద్ద రైతుల నుంచి ధాన్యం సేకరించమని, ఆదేశించామని, ప్రతి జిల్లాకు అపోర బడ్జెట్టులు తయారు చేయమని, జిల్లా అవసరాలు తీరిన తర్వాత ధాన్యం లేదా బియ్యం ఎగుమతికి అనుమతించాలని కూడా సూచించామని చెప్పారు.

అపోర కార్పొరేషన్ ప్రస్తుతం మిల్లర్ల నుంచి బియ్యం సేకరిస్తున్నది. బియ్యం మిల్లులకిందకురాని ప్రాంతాలలో ధాన్యం సేకరించమని అపోర కార్పొరేషన్‌ను ప్రభుత్వం కోరిందనికూడా మంత్రి చెప్పారు. రేషన్ ప్రాంతాలలోని హోటలు యజమానులు పర్మిటుమీద రేషన్ లేని ప్రాంతాలనుంచి బియ్యం తెచ్చుకొనడానికి ప్రభుత్వం అనుమతించిందని అన్నారు.

రాష్ట్రంలో కంట్రోలును కాని, రేషనింగునుకాని రద్దు చేయాలని ప్రభుత్వం ఉద్దేశించలేదనికూడా రెవెన్యూమంత్రి ప్రకటించారు.

సివిల్ సప్లయిల ఏర్పాటుమీద సభ వారు రెండు రోజుల చర్చ జరిపినప్పటికి సభ్యులు ప్రశ్నలకు రెవెన్యూ మంత్రి సమగ్రంగా సమాధానమిచ్చినా నేడు ప్రశ్నోత్తరాల సమయంలో పెక్కుమంది సభ్యులు అపోర సమస్యపై ప్రశ్నలు అడగడానికి ప్రయత్నించారు. రేషనింగ్ ధాన్య సేకరణపై అరగంట చర్చకు అవకాశం యివ్వాలని కోరగా సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అంగీకరించారు.

తరుగు ప్రాంతం అంటే?

తరుగు ప్రాంతానికి నిర్వచనం చెప్పమని ఒక సభ్యుడు కోరగా రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు "డిప్రెషిట్ ఏరియా" అంటే కొరతప్రాంతం అని అన్నారు. కొరతప్రాంతం అంటే స్కేర్సిటి ఏరియా అని మంత్రి అనగానే సభ్యులు గొల్లున నవ్వారు.

ధాన్యం ఉత్పత్తిలో తరుగు జిల్లాలను కొరతప్రాంతాలుగా ప్రభుత్వం నిర్ణయిస్తున్నదా లేదా మిగులు జిల్లాలలో ఇతర ప్రాంతాలకు బియ్యం ఎగుమతి చేయడంవల్ల కృత్రిమంగా కొరత ఏర్పడినందున వాటిని కొరత ప్రాంతాలుగ నిర్ణయిస్తున్నదా, ఢిప్రెషిట్ ఏరియా అంటే నిర్వచనం చెప్పవలసిందిగా కాంగ్రెసు సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య మంత్రిని కోరారు.

—:o:—

బొంబాయి, జూలై 6: దక్షిణ బొంబాయిలోని బైకులాలో నాల్గంతస్తుల భవనం వెనుకభాగం కూలిపోయిన పలితంగా, ఇద్దరు స్త్రీలు మృతి చెందారు. నల్గురికి స్వల్పంగా గాయాలు తగిలినవి.

ధాన్యాలపై సబ్సిడీల రద్దుకు రష్యా సూచన

న్యూఢిల్లి, జూలై 6:

ఆహారధాన్యాలమీద కేంద్రప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని రద్దుచేసి, అలా దాదుపుచేసిన మొత్తాన్ని వ్యవసాయ పథకాలకు పెట్టుబడికింద వినియోగించడానికిగాను రాష్ట్రాలకు ఇవ్వాలన్న సూచన నేడిచ్చిన ప్రారంభమైన రాష్ట్ర ముఖ్యమంత్రుల, వ్యవసాయమంత్రుల సమావేశంలో అందరి ఆమోదాన్ని పొందుతున్నట్టు కనిపిస్తున్నది.

ఆహారధాన్యాల సబ్సిడీకింద కేంద్రప్రభుత్వం ప్రస్తుతానికి సాలుకు 119 కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలనుంచి ఈ సూచన నేటి ఉదయం చర్చలో వినవచ్చింది. ఉదయం సమావేశంలో మొత్తం పదిరాష్ట్రాల ప్రతినిధులు ప్రసంగించారు.

ఎరువుల మీద ఇచ్చే సబ్సిడీలో కొంతభాగం ఈ మధ్యను కేంద్రం రద్దుచేసింది. ఇలా పొదుపు అయిన మొత్తాన్ని కూడా రాష్ట్ర వ్యవసాయ ప్రణాళికలకు ఇవ్వాలని ఒక రాష్ట్ర ప్రతినిధి సూచించారు.

ఉదయం సమావేశంలో ఆంధ్రప్రదేశ్ సూరు, గుజరాత్, మహారాష్ట్ర, హర్యాన ముఖ్యమంత్రులు, కేరళ, ఒరిసా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రులు ప్రసంగించారు. పీరందరూ మైనర్ ఇరిగేషన్ పథకాలకు, ఎరువులు ఎగుమతులకు కేంద్రం పెద్దమొత్తాలలో సహాయం చేయాలని కోరారు.

రైతులకు వాణిజ్యపు పంటలకు మాత్రమే కాక, ఆహారధాన్యాలకుకూడా మంచి ధర ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆహారంలో స్వయంపోషకత్వం లనేది దేశం మొత్తం లక్ష్యంగా వుండాలేకాని, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంయొక్క లక్ష్యంగా వుండరాదనికూడా వీరు తమ ప్రసంగాలలో కొట్టివక్కాణించారు. అంటే వాణిజ్యపుపంటలు పండిస్తున్న దేశకనంటి రాష్ట్రాలలో కూడా పంటల అభివృద్ధిని ప్రోత్సహించాలన్నఅర్థంలో ఈ సూచన జరిగింది.

రాష్ట్ర ముఖ్యమంత్రులు, వ్యవసాయ మంత్రుల సమాలోచనలు త్వరితగతిలో పూర్తి అవుతాయి.

లారీ ప్రమాదంలో వృద్ధురాలి మృతి

హైదరాబాద్‌లో దుర్ఘటన: డ్రైవర్‌సహా 3 కిరాయిలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 6: నేటి ఉదయం స్థానిక పంజాగుట్టప్రాంతంలో జరిగిన లారీ ప్రమాదంలో 51 సంవత్సరాల వృద్ధురాలు దుర్మరణం పాలైనది. లారీ డ్రయివరు సహా మరి ముగ్గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఈ పాగాకు లారీ బొంబాయికి వెడుతూండగా ఈ దుర్ఘటన జరిగింది. మలుపు తిరుగుతూండగా లారీ బోల్తాపడి రెండు పూరి పాకలకు గుద్దుకొన్నది. లారీ క్రింద పడిన ముసలమ్మ వెంటనే మరణించింది. డ్రయివరుకు వెంటనే స్పృహ తప్పిపోయింది.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే సోమాజిగూడ, దారుసలెం నుంచి అగ్నిమాపక దళాలు ప్రమాద ప్రాంతానికి వచ్చి పోలీసు శాఖవారి జీప్ సహాయంతో బోల్తాపడి ఉన్న లారీని ఎత్తారు కాని అప్పటికే దాని క్రిందపడ్డ ముసలమ్మ ప్రాణాలు పోయాయి.

క్షతగాత్రులు ముగ్గురినీ ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చడం జరిగింది.

ఆహార దాన్యాల వ్యాపారం ప్రభుత్వం చేపట్టే యోచన

భారత ఆహార సంస్థను సంప్రదిస్తున్నట్లు మంత్రి శ్రీ వి.బి. రాజు ప్రకటన

హైదరాబాద్, జూలై 6:

ధరలను అదుపులో పెట్టగల చర్యగా, ప్రభుత్వం ఆహార ధాన్యాల వ్యాపారం చేపట్టేటందుకు వీలవుతుందా? అన్న విషయాన్ని భారత ఆహారసంస్థను రాష్ట్రప్రభుత్వం అడగడం జరిగింది.

ఈ విషయాన్ని నేడు శాసన సభలో పౌర సరఫరాల శాఖా మంత్రి శ్రీ వి. బి. రాజావెల్లడి చేశారు.

భారత ఆహార సంస్థ యీ వ్యాపారాన్ని చేపట్టరేదని చెప్పే వక్షంలో ప్రభుత్వం వేరే మరొక అనుబంధ సంస్థకు ప్రయత్నం చేయవచ్చు ఉంటుందని మంత్రి అన్నారు.

అటువంటి అనుబంధ సంస్థనే గనుక ప్రభుత్వం ఏర్పాటు చేయాలి అంటే, 20 నుంచి 25 కోట్ల రూపాయల దాకా పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని శ్రీ వి. బి. రాజు చెప్పారు.

ఎట్టణ ప్రాంతాలలో నివసించే ప్రజల అవసరాల నిమిత్తం 120 కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. ఈ విషయంలో విదేశాలు సహాయపడించడం జరుగుతున్నది అని మంత్రి చెప్పారు.

ఆహార ధాన్యాలను ప్రభుత్వం ఎట్లా అజ్ఞాయిషి చేయ బోయేదీ తెలియచేసే శ్వేతపత్రం ఒకటి, త్వరలోనే కాగలదని మంత్రి సూచించారు.

రాష్ట్రంలోని రేషనింగుపై అరగంట జరిగిన సమాధాన యిస్తూ, చర్చకు మంత్రి మంత్రి పై విషయాలు వెల్లడి చేశారు.

పాతే అవసర వస్తువుల సేకరణ వాటి పంపిణీ మాత్రం ప్రయివేటు వ్యాపారరంగంలోనే ఉంటుంది అని, మంత్రి చెప్పారు.

ఏమేమే సభ్యులు ఆహార పదార్థాల విషయంలో 'ఏడ్డిడి' అన్న మాట వాడటాన్ని లయన ఖండించారు.

ఇది ప్రజలలో ఆందోళనను కలించడమే గాక ఉత్పత్తిదారు మిల్లుదారు దాచి వేసేటం

(మిగతా 2 వ పేజీలో)

పి. యు. సి. విద్యార్థులారా
క్లాసు టైనా - ప్యాసు టైనా
ఆంధ్రట్యుటోరియల్ కాలేజి
(బాడీ పేటలోనే చేరండి.
సముద్రమెట్టిన లేబరేటరీలు సమర్థులైన అధ్యాపకులు సమస్త సౌకర్యములుగల హాస్టల్సు
పుండి 18 సంవత్సరములనుండి కృషి చేయుచున్న సంస్థ ఇది యొక్కటే.
బాలుర కళాశాల — 2 వ లైను 4 అడ్డరోడ్డు
బాలికల కళాశాల — 2 వ లైను 6 అడ్డరోడ్డు
ఉచిత ప్రాస్పెక్టస్‌కు నేడే వ్రాయండి. లేదా స్వయముగా కలసికొనండి.
ఫోను: నెం. 317
గుంటూరు 4—7—67
చతుర్వేదుల మల్లికార్జునరావు
ప్రిన్సిపాల్.

మా "మహాలక్ష్మి ఎరువులు" అమ్మకానికి
M.L.C DIAMOND BRAND FERTILISERS MADRASJZ
ఏజంట్లు కావలెను
(మద్రాస్ ప్రభుత్వామోదం గలది)
మా ఎం. ఎల్. సి. డయమండ్ బ్రాండ్ స్టాండర్డ్ ఎన్. పి. కె. మిశ్రణములు, సూపర్ ఫాస్ఫేట్ ఎ.సి.పి. 5% & 10% మరియు ఎమ్రిస్ 20% సల్ఫాట్.
తక్కువ ధర—ఎక్కువ దిగుబడి—హెచ్చు లాభము
అమ్మోనియం సల్ఫేట్, యూరియా
ఏజంట్లకు మాత్రమే సప్లయి చేయబడును.
దీనిని తెప్పించి ఉత్పత్తిదార్లకు వెంటనే వ్రాయండి:
మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ,
15, త్యాగరాయ (గ్రామణి వీధి, కోదండరాము కెత్వేస్ పసుదుగ్గర, టి'నగర్, మద్రాసు-17.
తంతి: Fertiliser
ఫోన్: 441731

దిహిందుపూరుకో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ హిందుపూరు
టెండరు నోటీసు
ఈ క్రింద తెలిపిన పనులకు ఈ దిగువనంతకముందారువిచే సీలువేసిన టెండర్లు 14—7—67 తేది సా. 4 గంటలలోగా దాఖలుచేయ కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు మరియు వారంటీ మనుండి తేది 6—7—67 నుండి 14—7—67 వరకు సంబంధిత ఆఫీసులో పెట్టి ఒకటికి రూ. 5/— చెల్లించి పొందవచ్చును. టెండర్లను అక్టోబరు 14—7—67 తేది సా. 4.30 గం. కు హాజరైనవారి ఎదుట తెరిచెదరు.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు సొమ్ము	ధరావత్తు సొమ్ము
1.	ఆఫీసు నిర్మాణము	రు. 15,000/—	రు. 400/—
2.	ఫ్లష్ అవుట్ లెట్రిన్ నిర్మాణము	రు. 1,200/—	రు. 30/—
3.	కావలి మనిషి షెడ్ నిర్మాణము	రు. 1,100/—	రు. 30/—

హిందూపూరు, 20—6—67
(సం.) బి. ఎన్. రామచంద్రారెడ్డి, సెక్రటరీ.

SATYAM

విద్యా విషయము

ఆంధ్ర, ఉస్మానియా, అలిఘర్ విశ్వవిద్యాలయముల మెట్రికులేషన్కు వోరల్ పరీక్షలు పోస్టల్ట్యూషన్ నిర్వహించును. ఉచిత సాంపిల్కొరకు People's Tutorial College, Gu founcry Hyderabad.

ఆంధ్రాయూనివర్సిటీ, వాల్తేరు

టెండరు నోటీసు

నెం. AAI/55/ 1 తేది 30—6—67

ఆంధ్రాయూనివర్సిటి స్యాక్లి డుర్ ఫీక్సు లేదా రేడియో పమోవమున గల 'అతిధి గృహము'నకు ఎలక్ట్రికల్ ఇన్స్టలేషన్'' నకుంకు సీలువేసిన టెండర్లు రిజిస్ట్రార్, ఆంధ్రాయూనివర్సిటి, వాల్తేరు వారిచే 10—8—1967 తేదీ సా. 4 గంటల వరకు కోరబడుచున్నవి.

షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద 5 రూ. లు చెల్లించి దరకాస్తుమీద రిజిస్ట్రారునుండి పొందవలెను.

జి.ఎస్.ఆర్.ఎస్. ప్రకాశరావు
అసిస్టెంట్ రిజిస్ట్రార్, అకౌంట్స్

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

ఆవడి, ఏపోస్సు స్టేషన్పద్ద వివాహితులైన, ఏ మెన్, డి ఎస్సి. ఉద్యోగులు, మరియు ఆఫీసర్లకు నివాస వసతుల నిర్మించుటకు జారీచేయబడు టెండరు ఫారములు పొందుటకై 17—7—67తేదీ నాటికి దరఖాస్తులను చీఫ్ ఇంజినీరు, సదరన్ జోన్, మద్రాస్—9వారు కోరుకున్నారు. ఎస్టిమేటు మొత్తం రు. 35/- లక్షలు. ఇతర వివరములకు 5—7—67తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 683(194 /67.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

సూపరింటెండింగ్ యింజినీరు :
ఆపరేషన్ సర్కిల్ : అనంతపురం.

కుంటికల్లు సెంట్రల్ స్టోర్సు మండి, (1) మిక్కిలి పాతవైన (2) పనికి ఉపయోగింపబడనట్టి (3) తుక్కు సామగ్రులను, ఖరీదుకుకొని, యిత్తుకొన పోవుటకు యీ క్రింది వంతకము దారువిచే సీలువేసిన టెండర్లు 7—8—67 మ. 12 గంటల లోగా చేరువట్టుకోరబడుచున్నవి. టెండర్లు ఆరోదినం ఆ సమయములో హాజరుకాగోరు టెండర్లు యెదుట సా. 3—00 గంటలకు తెరువబడును.

టెండర్లు పెట్టదలచినవారు, సూపరింటెండింగ్ యింజినీరు, ఆపరేషన్ ఏ. పి స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు అనంతపూరు అనేమరుండి సెట్లు ఒకటికి రు. 10—30 వంతున కొన్నట్లుగానగాని లేక డివిజాండు డ్రాఫ్టురూపంలో పని దినములలో అనంతపూరు, ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఆపరేషన్, సూపరింటెండింగ్ యింజినీరు వారి ఆఫీసులోని చీఫ్ అకౌంటెంటు, ఆపరేషన్ వారికి చెల్లించి, పొందవచ్చును. టెండరు షెడ్యూలుకై పంపబడు మనియార్డర్లు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

(సం బి పి. నాయుడు,
సూపరింటెండింగ్ యింజినీరు, ఆపరేషన్,
అనంతపూరు.

ఆంధ్రపత్రిక వారపత్రిక చదవండి

ఏజంట్లు కావలెను

మదేక్ పాంట్లు,సర్టింగులు మరియు టోపీలాల్వలకు, కమీషనన్ పద్ధతిమీద ఏజంట్లు కావలెను. ఉచిత కాంపిల్సుకు వ్రాయండి : Sudesh Textile Mills, Ludhiana

WANTED

నెం 1 కి 150/ రు. నుండి 210/ రు. వరకు జీతముగల డ్రాఫ్ట్స్ మ్యాన్ మరియు వర్క్స్ ఇన్స్పెక్టరుగ పనిచేయుటకు శిక్షణ పొందే నిమిత్తము (ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జరుపు పరీక్షలకు) S.S.L.C. మరియుదానికి సమానముగు పరీక్షలు మరియు P.U.C మరియుదానికి సమానముగు పరీక్షలతో పాస్ లేక ఫెయిల్అయిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్సు మరియు అప్లికేషను పారంలకుగాను రు.1—50M.O చేయవలెను. గవర్నమెంటు స్కాలర్షిప్, హాస్టలు వసతులు గలవు. ఉద్యోగముస్యారంటి. General Mathematics విద్యార్థులుకూడ అర్హులు. 9 నెల కోర్సు. K.Nagabhushanam B. E. principal, S C Engineering College, Bellary phone No 507 Registered by the Government

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1967—68 సంవత్సరంలో, ఆంధ్ర ప్రాంతంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలు పాలిటెక్నిక్కులు, మరియు యితర సాంకేతిక సంస్థలందు ప్రవేశము పొందు విషయమై.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందలి ఆంధ్ర ప్రాంతంలో గల ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజీలు, పాలిటెక్నిక్కులు మరియు యితర సాంకేతిక సంస్థలందు ప్రవేశము పొందుగోరు వారికి, వారిలో ఎస్. సి. సి., ఎ. సి. సి., క్రీడలు మరియు అదనవిద్యాసంగములందు పాల్గొనియున్న విద్యార్థులకు యీ క్రింది తెలిపిన విధముగా 1967—68 విద్యా సంవత్సరములో సీట్లు రిజర్వు చేయబడునని తెలియపర్చడమైనది.

(1) ఎస్. సి. సి. మరియు ఎ. సి. సి.లో నిర్ణీత సర్టిఫికేట్లు గల విద్యార్థులకొరకై 2% సీట్లు ప్రత్యేకంగా కేటాయింపబడును.

(2) ఆటలు మరియు పోటీలలో పాల్గొను విద్యార్థులకు (క్రీడాకారులకు 2% సీట్లు కేటాయింపబడును.

(3) వక్తృత్వ పోటీలు, డిబేట్లు, వ్యాసరచన, నృత్యము, నాటకము, సంగీతము, చిత్రలేఖన వంటి లలిత కళల పోటీలయందు పాల్గొన్నవారికి మరియు స్కౌట్సు మరియు గైడ్స్ ప్రెసిడెంట్లకు 1% సీట్లు కేటాయింపబడును

బంగారు కంట్రోల్ ఆర్డర్ రద్దువలన నందువలన, 1967—68 విద్యాసంవత్సరం నుండి నిరుద్యోగులైన స్వర్ణకారుల బిడ్డలకు సీట్లు కేటాయింపు వుండదు.

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ } డైరక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్.

పన్నుల ఎగవేత నిరోధ చర్యలు

కేంద్రం శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు మొరార్జీ దేశాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 6:

పన్నుల ఎగవేతను అరికట్టే విషయమై కేంద్రప్రభుత్వం అతి తీవ్రంగా యోచిస్తున్నదనీ, యీ విషయమై ఏ పద్ధతులు అనుసరించాలో సమగ్రమైన పరిశీలన జరుపుతున్నదనీ ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్సభలో హామీ యిచ్చారు.

దేశంలో 200 కోట్ల నుండి300 కోట్ల రూపాయల మేరకు పన్నులు ఎగవేయబడిన వన్న శ్రీ కొల్లార్ అంచనాతో శ్రీ దేశాయ్ అంగీకరించలేదు. సభలో ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ సంవత్సరానికి 15కోట్ల కంటె పన్నులు ఎగవేత పుండదని అన్నారు.

తగినంత వ్యవధి లేనిదే పన్నులు ఎగవేసిన కేసులపై విడివిడిగా సవివరంగా ప్రకటన చేయ మానికి శ్రీ దేశాయ్ నిరాకరించటంలో ప్రతిపక్ష సభ్యుల నిరసన తెలియజేశారు.

దీనిపై అనేక పాయింట్ ఆఫ్ ఆర్డర్లు వచ్చాయి. సభాపతి రూలింగు యిస్తూ సభ వారికి ఏ విషయాన్ని గురించి అయినా తెలుసుకునే హక్కు వున్నదనీ అయితే వ్యక్తిగతమైన కేసులనుగురించి సమాచారం అందజేసేటప్పుడు మంత్రులకు ముందుగా వ్యవధి యివ్వాలని పేర్కొన్నారు.

శ్రీ దేశాయ్ అబద్ధం చెబుతున్నారనని నాదోషవాదాలతో శ్రీ లిమాయే అన్నమాటలకు వుపప్రధాని తీవ్ర అభ్యంతరం చెప్పారు' పార్లమెంటరీసాంప్రదాయాలకు విరుద్ధమైన మాటలను శ్రీ లిమాయే అనకుండా వుండాలిసిందని సభాపతి పేర్కొన్నారు.

కనోజువురపాలక సంఘాధ్యక్షుడు ఎగవేసిన పన్నుగురించి డా. రామ్ మనోహర్లోహియా ప్రశ్నించగా ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పటేనాయకు, కాన్పూరు పారిశ్రామిక వేత్త శ్రీ రాయ్ రతన్ గుప్త ఎగవేసిన పన్నులగురించి శ్రీయుతులు లిమాయే ఎస్. ఎం. జోషీలు ప్రశ్నించారు.

వీరిని గూర్చిన సమాచారాన్ని దాచిపెట్టాలన్న భావం తమకు ఎంతమాత్రము లేదు పొయినప్పటికీ యిప్పటికిప్పుడు ఆ విషయమై తాను మీ చెప్పజాలనని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

పన్నుల ఎగవేతను అరికట్టేందుకు కైకొన్న చర్యలను గురించి ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ వివరిస్తూ యీ విషయమై లాభకరమైన సమాచారాన్ని పేర్కొనిన వారికి పుణ్యదాయ బాంబాయి, ఢిల్లీ, కలకత్తా నగరాలలో గూడుచారిశాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నాలుగు విభాగాలద్వారా 1967 ఏప్రిల్ నెలనాటికి 21.36 కోట్ల మేరకు పన్నుల ఎగవేత సమాచారం అందిందని అన్నారు.

పన్నులు ఎగవేసిన కొందరికి పద్మభూషన్ బిరుదులు యివ్వబడినమాట వాస్తవమేనా అని శ్రీ విశ్వనాథన్ ప్రశ్నించారు దానికి శ్రీదేశాయ్ సమాధానం చెబుతూ అటువంటి సమాచారం తమకు అందలేదని అన్నారు.

పన్నుల ఎగవేతదారులకు పద్మభూషన్ బిరుదులే యిస్తే యిక దేశాన్ని దేవుడే కాపాడాలి అని శ్రీ హెంబారువా అన్నారు. ఈ విషయం తమకు తెలియదని అన్న మంత్రి ప్రకటనను గూడా అర్థంచేసుకొనటం కష్టంగా వున్నదని అన్నారు.

ఇందిరతో కామరాజ్ సమాలోచన

న్యూ ఢిల్లీ, జులై 6—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని నేటి ఉదయం కలుసుకున్నారు.

హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెసు వాదులలో గల అభిప్రాయ భేదాలను వారు చర్చించినట్లు తెలుస్తున్నది. మధ్య ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్లలో కాంగ్రెసు ప్రభుత్వాలు పనిచేస్తున్నతీరును తెన్నులను వారు పరిశీలించారని కూడా భావిస్తున్నారు.

శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్య ఘోష్లు శ్రీ కామరాజును కలుసుకున్నారు.

శ్రీ వి. బి. రాజు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

దుకు కూడా అవకాశం యిస్తుందని మంత్రి అన్నారు.

"అక్కుళ్లు" ధర పెంచినప్పటికీ మిల్లర్ల దగ్గరకి రావడం లేదు. పీటి విషయంలో జిల్లా అధికారులకు ధాన్య సేకరణకై అన్ని విధాల ప్రయత్నం చేయమని ఆదేశిస్తూ తగులబడి కారాలను కూడా యివ్వడంజరిగింది అనిమంత్రి పేర్కొన్నారు.

ఎక్కడ మిగులు ధాన్యం ఉన్నా వెంటనే వాటిని సేకరించమని ఆదేశాలు యివ్వడం జరిగిందని, మంత్రి చెప్పారు.

ఈ ఏడాది యిబ్బందులను, అవాంతరాలు నిల్వలు లేక పోడమే కారణమని, కాని ఈ సంవత్సరం యితర రాష్ట్రాలకు, బియ్యం ఎగుమతులు చేయడం చేత ఆవాంతరాలు నిల్వలు సాధ్యం కాలేదని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల రవాణాపై కంట్రోలు ఉండటం చాలా అవసరమని, ఎత్తివేయర్థ అంతా కూడా అది సక్రమంగా అమలు కావటం లేదన్నదేనని శ్రీ రాజు అన్నారు.

లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లయితే వెంటనే సరిదిద్దవలసినదిగా మంత్రి అన్నారు.

రైతులకు ఎరువుల సరఫరా

శ్రీ వెంకన్న విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 6:

శ్రీ గుర్రం చిదానందన్న (కాం):—పంచాయితీరాజ్య సంస్థల ప్రజల అభివృద్ధికి, సంబంధించిన పనిజరుగడం లేదనిన్న అసెంబ్లీలో విమర్శించారు.

ఎరువులు,క్రిమి సంహారక మందులు, యీ సంస్థలు రైతుకు సకాలములో సక్రమంగా అందజేసేటట్టు చూడాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ శివయ్య (మి.క):—దాపుల త్రవ్వకానికి ప్రస్తుతం అందజేస్తున్న రూ 750ల సహాయాన్ని రూ1500కు పెంచాలనికోరారు.

రు 750ల వంన ఒక్క బావి త్రవ్వాలంటే రెండు మూడేళ్లు పడుతున్నదని అన్నారు. చిన్న నీటి పనరుల పథకాలు, రోడ్ల నిర్మాణం సరిమ్మత్తు సక్రమంగా జరగడం లేదని ఆయన చెప్పారు.

ఈ సంస్థలను రద్దు చేయాలని, ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితులు కొనసాగిస్తే ప్రమాదాలు ఏర్పడ గలవని, యీ సభ్యుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పన్నులు వసూలు చేయడంలో ఒక పద్ధతి ఆలోచన పెట్టుకోలేదని, పట్టుదలగా వసూలు జరపడం లేదని ఆయన విమర్శించారు.

పురపాలక సంఘాలవారు యింటి పన్నులు కొన్ని మార్గాలను ప్రతిపదికగా పెట్టుకొని విధించటంలేదనీ, ఇష్టంవచ్చినట్లు వేస్తున్నారని ఆయన అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షులనికి సంబంధించిన వ్యక్తుల యిళ్లపై ఒక రకంగాను, ఇతరుల ఇండ్లపై మరొక రకంగాను పన్నులు విధించిన సందర్భాలు ఉన్నాయి అని శ్రీ శివయ్య అన్నారు.

అధికారులు కూడా వారి చెప్పుచేతలలో ఉండి పోవడం జరుగుతోంది అన్నారు.

పురపాలక సంఘాలకు ఆదాయం పెరిగే మార్గాలను ఆయన సూచిస్తూ, నీటిపన్ను క్రింద పూర్వం నివాసా టిక్కిట్లపై రెవిన్యూ స్టాంపులు అతికించి అమ్మేవారని అందువల్ల ఈ పన్నుఎగవేత జరిగేదికాదని కొంతకాలంగా యీ పద్ధతి మారి, నివాసా టిక్కెట్లపై కేవలం రబ్బరు ముద్రవేసి అమ్మడం మాత్రమే జరుగుతోందని శ్రీ శివయ్య చెప్పారు.

ఈ పద్ధతికి స్వస్తిచెప్పి, రెవిన్యూ బిళ్లలు విధిగా అతికించాలని ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చిన పక్షంలో, అదనంగా రు 5 కోట్ల

(మిగతా 8 వ కాలంలో)

ఇండసారీ తయారీకి అవకాశం

సహకార చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 5: చక్కెర ఫ్యాక్టరీలు తమ స్వంతం భర్తీ చేసుకోవానికి వీలుగా బెల్లం, ఖండసారి ఉత్పత్తి చేయుటానికి అనుమతిత్వాలని ఖచేత ఇక్కడ సమావేశం అయిన ఆంధ్రప్రదేశ్ సహకార చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్య దక్షిణ భారత చక్కెర మిల్లులసంఘం (ఆంధ్రశాఖ) సంయుక్తంగా ప్రభుత్వాన్ని గట్టిగా కోరాయి.

ప్రస్తుత కంట్రోలుధరకు చెరుకుకొంటుంటం చాల కష్టంగా ఉన్నదనిన చక్కెర స్థానే సహకార చక్కెర ఫ్యాక్టరీలు బెల్లంగానీ లేక ఖండసారీ రెండూ ఉత్పత్తి చేయాలనీ నిర్ణయిస్తూ సమాఖ్య ఒక తీర్మానం ఆమోదించింది.

దక్షిణభారత చక్కెర మిల్లుల సంఘం ఆంధ్రశాఖ తన తీర్మానంలో రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలలో బెల్లం ఖండసారీ చక్కెరలను కూడా ఉత్పత్తి చేసిన ఆధ్వారా చెరుకుకు మంచి ధర యివ్వటానికి ఫ్యాక్టరీలలో స్థానిక కలిగేట్టు చేయాలని కేంద్ర ఆహారధాన్య సాయ మంత్రిత్వశాఖను కోరుతూ తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్కు చక్కెర కొత్తధరను తక్షణమే ప్రకటన చేయాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని పై సంఘం అభ్యర్థించింది.

ఇజ్రేల్ దురాక్రమణకు స్వస్తి: పాలస్తీనా సమస్యపై రాజీ

టెల్ అవీవ్కు అరబ్ దేశాలు గుర్తించడానికి ఈజిప్టు పరతంత్రం

ఐక్యరాజ్యసమితి, జులై 6:

ఇజ్రేల్ దురాక్రమణకు స్వస్తిచెప్పి, పది లక్షల మంది పాలస్తీనా కాందిశీకులకు ఐక్యరాజ్యసమితి ద్వారా ఫైనిసైట్ జరిగి, 20 సంవత్సరాల క్రితం మాతృదేశమైన పాలస్తీనా నుంచి గెంటివేయబడిన పాలస్తీనాపౌరులలో తిరిగి రాగోరిన వారిని ఇజ్రేల్ అనుమతించిన పక్షంలో అరబ్ దేశాలు ఇజ్రేల్ను గుర్తించడానికి సుముఖంగా వుండిగలవని ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉపప్రధాని మహమ్మద్ ఫౌజీ నిన్న ఇక్కడ చెప్పారు.

గాజారంగం ఇజ్రేల్లో ఒక భాగమని ఇజ్రేల్ రక్షణ మంత్రి జనరల్ మోషే దయాన్ నిన్న టెల్ అవీవ్లో ప్రకటించారు. గాజా ప్రాంతాన్ని తమ భూభాగంలో విలీనం చేయడానికి చర్యలు కైకొనగలదని, ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఇజ్రేల్కు ఇతర దేశాలకు స్వేచ్ఛగా ప్రయాణం చేయడానికి త్వరలో అనుమతి ఇస్తే బడగలదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

క్రిందటి మాసంలో జరిగిన యుద్ధంలో స్వాధీన పరచుకున్న జెరుసలేం పాత పట్నాన్ని తాము ఒదులుకోబోమని ఇజ్రేల్ కార్మిక శాఖ మంత్రి జనరల్ ఇగాల్ అల్లాన్ నిన్న జెరుసలేంలో ప్రకటించారు.

జెరుసలేం నగరం ఎట్టి లేలను ఇజ్రేల్కు లభించిందని, ఈ నగరాన్ని స్థాపించినది ఇజ్రేలీయులన్న వాస్తవాన్ని ప్రపంచం గుర్తించాలని, దాన్ని పవిత్ర నగరంగా రూపొందించారని ఆయన అన్నారు.

జెరుసలేం నగరాన్ని ఇజ్రేల్ అక్రమించడం చట్టబద్ధమైనదని ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ చేసిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ఆయనపై విధంగా చెప్పారు.

—:o:—

జులై 11 న కేంద్ర ఉద్యోగులచే నిరసన ప్రదర్శన

హైదరాబాద్, జులై 5—గజెటెడ్ గుమస్తాల సంఘం అభివృద్ధి నిరోధక ప్రదర్శనలకు అనుమతి తెలియజేయబడినదని జులై 11 వ తేదీన దేశం అంతటా గల సుమారు 25 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, నిరసనదినం జరుపుతారు.

ఉద్యోగులు ఆరోజున ప్రదర్శనలు జరుపుతారు, ప్రత్యేకంవచ్చిన పనిగంటలు గడుపుతారని, ఆంధ్రప్రదేశ్కోసం కేంద్ర ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సుబ్బరాయుడుగారు తెలియజేశారు.

పురపాలక సంఘం సిబ్బందికి ఫించన్

హైదరాబాదు, జులై 5 — పురపాలక సంఘాల ఉద్యోగుల పించను యిచ్చే పథకం తెలంగాణా ప్రాంతంలో యిప్పుడు అమలులో ఉన్నదని, 1967 ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఈ పద్ధతిని ఆంధ్ర ప్రాంతానికి కూడ పద్రింపజేయడానికి ఉత్తర్వులు జారీ అవుతున్నాయని శ్రీ వెంచురామానాయుడు చెప్పారు.

కొత్త పట్టణాలను, నగరాలను క్రమబద్ధంగా అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం సూచించిన నమూనా బిల్లు పద్ధతిలో న్యాయ సంఘం ఒక సమగ్రమైన బిల్లును రూపొందించింది, ఈ బిల్లును ప్రభుత్వం త్వరలోనే సభలో ప్రవేశపెడుతుందని శ్రీవెంచురామానాయుడు అన్నారు.

పురపాలక సంఘాల ఆర్థిక పరిస్థితి చెప్పుకోదగ్గంత పటిష్టంగా లేనందున అధిక జీత భత్యాల చెల్లింపునకు అవసరమైన అదనపు ఖర్చులో 50 శాతం వచ్చే విధం కూడా భరించడానికి ప్రభుత్వం నిశ్చయించింది అని మంత్రి వివరించారు. ఇందు నిమిత్తం 1967—68 బడ్జెట్లో 14.48 లక్షల రూపాయలు కేటాయించబడినవున్నారు.

1968 మార్చి ఆఖరుకు 43 పురపాలక సంఘాలు నీటి సప్లయి సౌకర్యాలు ఏర్పాటు చేయగలుగుతాయని, రెండు పబ్లిసిటీలో పాక్షిక భాగాన్ని మరుగుపాయిధల సౌకర్యాలు ఏర్పడతాయని ఆయన చెప్పారు.

పురపాలక సంఘాల సమిష్టి ప్రయోజన పనులకు అప్పులు సంజూరు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు పరిశీలనలో వున్నవని ఆయన చెప్పారు.

హైదరాబాద్లో గృహాల నమూనా నిర్మించడానికి ప్రభుత్వం కైకొన్న చర్యలను వివరిస్తూ, 43.40 లక్షల రూపాయల ఖర్చులో 173 మధ్య తరగతి ఆదాయం వారికి పనికివచ్చే గృహాల నిర్మాణాన్ని, 44.29 లక్షల రూపాయల ఖర్చుతో తక్కువ ఆదాయం గల వారికి పనికి వచ్చే గృహాల నిర్మాణాన్ని, 20 లక్షల రూపాయల ఖర్చుతో, ఆర్థికంగా వెనుకబడిన వారికి 298 తక్కువ ఖర్చు యిల్లు నిర్మాణాన్ని చేపట్టనని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని, వాటికోసం 40 లక్షల రూపాయల ఖర్చుతో వివిధ ప్రాంతాలలో భూమి సేకరణ జరుగుతున్నదని మంత్రి వివరించారు.

మధ్యతరగతి ఆదాయం, తక్కువ ఆదాయం గల వారికి గృహ నిర్మాణానికి సంబంధించిన పథకాలకు 88 లక్షల రూపాయలు సహాయం చేయవలసిందని కేంద్రాన్ని కోరినట్లు కూడా ఆయన వెల్లడించారు.

1965లో షేక్ అబ్దుల్లా శాస్త్రికి వ్రాసిన లేఖ

న్యూఢిల్లీ, జులై 6:

భారత దేశానికి నేను వ్యతిరేక ప్రచారం చేయదల్చుకుని వుండివున్నట్లయితే, లోగడే కొన్ని విదేశాల ఆహ్వానాల మీద యీ దేశం నుంచే పోయి ఆ దేశాలలోనే వుండిపోయే వాణ్ని అని'' పేర్కొంటూ 1965 నాటి లో స్వర్గీయప్రధాని శ్రీ లాల్బహదూర్ శాస్త్రికి షేక్ అబ్దుల్లా ఒక లేఖ వ్రాశారు

ఇంతవరకు ప్రకటింపబడని ఆ లేఖ జులై 9, 1965 నాడు శ్రీ శాస్త్రికి వ్రాయబడినట్లు తెలుస్తోంది. ఆ లేఖ షేకు అబ్దుల్లా భారత దేశం తనకు పాస్పోర్టు యిచ్చినా ఇవ్వకపోయినా సరే, తాను విదేశాలకు వెళ్లదలుచుకుంటే వెళ్లివుండేవాడను'' అని అన్నారు.

స్వర్గీయ ప్రధాని కొన్ని దేశాల పర్యటన ముగించి వచ్చిన తర్వాత అబ్దుల్లా ఈ లేఖ వ్రాస్తూ తాను అంతకు పూర్వం పర్యటించి వచ్చిన దేశాలలోనే శ్రీ శాస్త్రి కూడా పర్యటించివచ్చారు. కనుక, అయా దేశాలలో శ్రీ శాస్త్రి అయా నాయకుల ద్వారా తనను గురించి తెలుసుకుని వుండి వుంటారని కూడా షేకు అబ్దుల్లా ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ లేఖను షేకు అబ్దుల్లా ఉడకమండలం నుంచి వ్రాశారు.

తన లేఖలో షేకు అబ్దుల్లా 1965 జులై 2వ తేదినాడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చేసిన ఒక ఉపన్యాసాన్ని కూడా పేర్కొన్నారు.

పాకిస్తాన్ రేడియోలో గల సమస్యలను గౌరవ యుక్తంగా, పరిష్కరించుకోవాలని శ్రీ రాధాకృష్ణ ఇటు ఉపన్యాసంలో అన్నారు.

ఆ విషయాన్ని షేకు అబ్దుల్లా తమ లేఖలో ఉదహరించారు. భారత, పాకిస్తాన్ సమస్యాత్మకం ఉభయ దేశాల మనుగడకు అత్యంత అవశ్యకమని తాను అనుకుంటున్నానని షేకు అబ్దుల్లా లేఖలో వ్రాశారు. పాకిస్తాన్లోని కొంతమంది రాజకీయ నేతలతోను అధికారులతోను తమకుగల సంబంధ బాంధవ్యాలను అ దృక్పథంతోనే చూడాలని వాదించారు.

తాను, పాకిస్తాన్ వారికి, ఉభయ దేశాల పైరభావం ఉభయుల శ్రేయోభిలాషి, యింత ప్రమాదకరమో తెలియజెప్పడమే తమ ఉద్దేశమని, ఆ లేఖ పేర్కొన్నది.

కాశ్మీర్ సమస్య గురించి కల్లు చెవులూ మూసుకుని, జీవనశైలి జీవించమనే విధానం అవలంభించడం సంధిచికాదని ఆ లేఖలో షేకుఅబ్దుల్లా అన్నారు. ఈ పరిహేడు సంవత్సరాలలోను ఈ ఉగ్రవాదపట్టి వాటం ప్రస్తుత సమస్య యేమీ ప్రయోజనకారి కాలేకపోయినదని నేను అనుకుంటున్నాను. ఈ పద్ధతి మూలకంగా అస్థిరత్వం ప్రమత్తత, ప్రజలకు మనోస్థైర్యం మాత్రం లభించాయిని నేను అనుకుంటున్నాను'' అని కాశ్మీర్ మాజీ ప్రధాని పేర్కొన్నారు.

లండన్లో జూన్ 20, 1965 నాడు శ్రీ శాస్త్రి జరుగు ఆల్జీర్స్లో చౌ ఎన్ లైతో జరిపిన సమావేశంపై చేసిన వ్యాఖ్యను ఇందులో ప్రస్తావించి షేకు అబ్దుల్లా చౌ ఎన్—లైతో తన చర్చల విషయంలో ఏర్పడ్డ ''అపార్థం'' ముఖాముఖి చర్చలలో తొలగిపోవచ్చునని అన్నారు.

ఆల్జీర్స్లో చౌ ఎన్—లైతో షేకుఅబ్దుల్లా సమావేశం, ప్రజలు షేకు అబ్దుల్లా చౌ పట్టనుంచి నైతికమైన లేదా మరొక రకమయినా సహాయాన్ని ఆర్థించడానికి జరిగింది అనే ఆ సంశయాన్ని కలిగించగలదు అని, శ్రీ శాస్త్రి అన్నారు.

''కనిన పక్షం మేము కోరేదల్లా మా మాటలు వినకుండానే మన్నల్ని 'ఇండియన్' పద్ధు అని మాత్రమే''నని శ్రీ అబ్దుల్లా శ్రీ శాస్త్రికి వ్రాశారు. తన లేఖను ముగించే ముందు ముఖాముఖి చర్చలు మాత్రమే అపార్థాలను తొలగించగలవని మరొకసారి పేర్కొన్నారు.

కంట్రోళ్లే అమలులో అపకతపకలు

రేషనింగు పై చర్చలో ప్రతిపక్ష సభ్యుల నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 6: రాష్ట్రశాసన సభలో నేడు రేషనింగు విధానంపై జరిగిన అర గంట చేపు చర్చలో పాల్గొంటూ సభ్యులు ప్రభుత్వం విధించిన కంట్రోళ్లను పరిపాలనా యంత్రాంగం సక్రమంగా అమలు జరపడం లేదని, యీ కంట్రోళ్లను ఉద్యోగులు అంద పన్నే వారికి పనికి వచ్చే 432 గృహాల నిర్మాణాన్ని, 20 లక్షల రూపాయల ఖర్చుతో, ఆర్థికంగా వెనుకబడిన వారికి 298 తక్కువ ఖర్చు యిల్లు నిర్మాణాన్ని చేపట్టనని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని, వాటికోసం 40 లక్షల రూపాయల ఖర్చుతో వివిధ ప్రాంతాలలో భూమి సేకరణ జరుగుతున్నదని మంత్రి వివరించారు.

మధ్యతరగతి ఆదాయం, తక్కువ ఆదాయం గల వారికి గృహ నిర్మాణానికి సంబంధించిన పథకాలకు 88 లక్షల రూపాయలు సహాయం చేయవలసిందని కేంద్రాన్ని కోరినట్లు కూడా ఆయన వెల్లడించారు.

గొండీతనానికి వినియోగిస్తున్నారని, అతి నిశితంగా విమర్శించారు.

కంట్రోళ్లను సమర్థించిన పలువురు వాటిని గట్టిగా అమలు చేయడానికి, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని అభ్యర్థించారు.

సంఖ్యాసహిత సమస్యల విషయంలో ప్రభుత్వ వ్యాపారాన్ని ప్రవేశ పెట్టాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను, కూడా చాలామంది సభ్యులవారు సమర్థించారు.

ఒకరిద్దరు సభ్యులుమాత్రం ప్రభుత్వ వ్యాపారంవల్ల ధరలు మరింత పెరగడమే గాని ప్రత్యేకంగా సాధించిందంటూ ఏమీ ఉండదని పేర్కొన్నారు.

డెమోక్రాటిక్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ పి. సి. రాజన్ యీ చర్చను ప్రారంభిస్తూ రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో బియ్యంలో నూకలు పట్టి కలిపి అమ్ముతున్నారని, కిలో 89 పైసలకు అమ్ముతున్నారని ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

చిత్తూరు జిల్లాలో ఒక సిండికేటు,బియ్యం సరఫరాలు ఉన్నదని, ఆ సిండికేటు కూడాధరలు పెంచి ఉద్యోగం అమ్ముకుంటున్నదని ఆరోపించారు.

చిత్తూరు జిల్లాకు వెల్లూరు నుంచిబియ్యం సరఫరా అవుతున్నాయనీ, అయితే యీ సరఫరా సకాలంలో జరగడం లేదని (బెల్టు) ప్రాంతంలో ఒక చోటు నుంచి మరొక చోటుకు తీసుకుని పోవడానికి కూడా వీలు లేకుండా నిర్బంధ ఆంక్షలు విధించారని, యిందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.

శ్రీ జి. సి. వెంకన్న (కాం) ప్రభుత్వ ఆహార విధానాన్ని గట్టిగా సమర్థించారు. అయితే యీ విధానాన్ని మరింత గట్టిగా, అమలుజరుపవలసి ఉన్నదని, ఆయన చెప్పారు.

అనంతపురం జిల్లాలో బియ్యం బ్లాక్ మార్కెట్టు ధరలకు కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని, శ్రీ వెంకన్న చెప్పారు.

ఈపరిస్థితులలో మార్కురావాలంటే పెద్ద ఎత్తున చౌక ధర దుకాణాలను నెలకొల్పాలి వాటికి సరకు సరాలలో సరఫరా చేస్తూ దుకాణాల నుంచి, సరకు రీసుకోవడానికి, ప్రజలకు కార్డులను జారీ చేయాలని, సూచించారు.

రాయలసీమను, ప్రాంతమంతా కలిపి ఆహార మండంగా చేసి ప్రతిపా

నక్సల్ బరీ పరిస్థితిపై చైనా విష ప్రచారం

పెకింగ్‌కు భారత్ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, జూలై 5.

నక్సల్‌బరీ పరిస్థితిపై పెకింగ్ రేడియో ప్రసారాలకు భారత్ నేడు చైనాకు తీవ్రమైన నిరసన తెలియజేసింది. చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ప్రోత్సహించే ఈ ప్రసారాలు, అంతర్జాతీయ ప్రవర్తనా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, ఇది భారత్ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకొనటమేనని భారత్ పేర్కొన్నది.

భారత్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనటానికి, వాటిపై వ్యాఖ్యానించటానికి చైనా ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదని, అంతేకాక భారత్ ఆంతరంగిక వ్యవహారాలతో చైనాకు ఎట్టి ప్రమేయం లేదని భారత్ స్పష్టం చేసింది.

భారత ప్రభుత్వ విధానాలను, చర్యలను విమర్శిస్తూ దేశంలో చైనా రాయబార కార్యాలయం నడిపేస్తున్న పత్రికలను నిరసిస్తూ, చైనా రాయబార కార్యాలయానికి ప్రభుత్వం మరొక నిరసన పత్రం అంద జేస్తూ, యీనాటి తిరిగి జరిగిన దేశంలో చైనా రాయబార కార్యాలయంలో బులెటిన్ల ప్రచారాన్ని ప్రభుత్వం నిషేధించగలదని భారత్ హెచ్చరించింది.

పెకింగ్‌లో శ్రీ కె. రఘునాథ్‌పై 'బహిరంగ విచారణ' గురించి, న్యూఢిల్లీలోని చైనాదౌత్య ప్రతినిధులు 'భారతీయుల హింసకు వ్యతిరేకంగా జరిపిన పోరాట్లు' గురించి వెలువడిన సాహిత్యం భారత్ వ్యతిరేక ప్రచారంతో పుంజీభవించి ఉన్నదనీ, భారత ప్రభుత్వం ఈ ప్రతీకార చర్యలు గైకొంటున్నదనీ ప్రభుత్వం ఆ నిరసన పత్రంలో తెలియజేసింది.

తమ ప్రభుత్వ ప్రకటనలు అన్ని మునుగులో చైనా దౌత్య కార్యాలయం యింత పరకూ భారత్ వ్యతిరేక ప్రచారాన్ని సాగిస్తూ వచ్చిందనీ, యిప్పుడు ఆ మునుగు తొలిగించుకుని అధికార ప్రకటనలని ఏ విధంగానూ చెప్పడానికి వీల్లేని సాహిత్యాన్ని ప్రచురిస్తున్నదనీ భారత్ పేర్కొన్నది.

నక్సల్‌బరీ పోలీసు స్టేషన్‌పై తీవ్రవాదుల దాడి

డార్జిలింగ్, జూలై 5 : అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందిన 600 మంది తీవ్రవాదులు నేటి మధ్యాహ్నం నక్సల్‌బరీ పోలీసు స్టేషన్ దగ్గరకు పూర్తిగింపుగా వెళ్లారని ఇక్కడకు వార్తలు అందాయి. వారు పోలీసుస్టేషన్‌కు 200 గజాల దూరంలో ఉండగా ముందు రావలదని, ఎవరి దారిన వారు పోవలసిందనీ పోలీసులు వారిని హెచ్చరించారు.

తీవ్రవాదులు కొంత సేపు నినాదాలు చేసి, పోలీసు స్టేషన్‌కు సమీపంలో గల గ్రామంలో సమావేశం జరిపారు.

తీవ్రవాదులు విల్లంబులను, యితర మారణాయుధాలను ధరించారని కూడా తెలిసింది.

వారందరూ 144వ సెక్షన్ ఉల్లంఘించి నేపాల్ సరిహద్దులో ఉన్న మణిరాంతోటే నుంచి పారీవది తీరం మీదుగా నక్సల్‌బరీ పోలీసు స్టేషన్ దగ్గరకు వచ్చారు. మణిరాం తోటే తీవ్రవాదుల స్థావరం. పోలీసు స్టేషన్‌లోని ఆయుధాలను కొల్లగొట్టి, పరిసరాలలోని పోలీసు శిబిరాంపై దాడి చేసే ఉద్దేశంతో తీవ్రవాదులు వచ్చి ఉండరని పోలీసు వర్గాల వారు అన్నారు.

'సమితి చర్య దురదృష్టకరం' వాగ్రా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 5 : అరబ్ భూభాగాల నుంచి ఇజ్రేలీ సాయుధ దళాలను నిర్బంధంగా ఉపసంహరించాలన్న సంధి రాజ్యాంతీర్మానాన్ని ఐ.రాజ్య సమితి నిర్వహణ సభ అత్యవసర సమావేశం త్రోసిపుచ్చడం "దురదృష్ట కరమని" భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడ అన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీల్లో కొత్తకోర్సులఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5: రాష్ట్రంలో ఇంజనీరింగ్‌కళాశాలల్లో ప్రస్తుతం వున్న కోర్సులకు అడ్మిషన్లు పెంచే అవకాశాన్ని పరిశీలించడానికి రాష్ట్రప్రభుత్వం నలుగురు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. విద్యామంత్రి శ్రీ టి. వి. రాజులువేడు శాసనసభలో శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి. ఆర్. దాస్ ఈ సంఘానికి కన్వీనర్‌గా ఉన్నారని, ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అబిద్‌అలీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ శాఖాధిపతి శ్రీ సీతాపతిరావు, శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయం స్పెషల్ ఆఫీసర్ శ్రీ రామకృష్ణ యిందులో సభ్యులుగా ఉన్నారని ఆయన తెలిపారు.

ఈ సంఘం ఆయా విద్యా సంస్థలు సందర్శించి చర్యలు జరిపి తన సిఫార్సులతో నివేదికను సమర్పించినదని మంత్రి చెప్పారు.

ఆయుర్వేద ఇంటెగ్రేటెడ్ కోర్సు, బి. ఎస్. సి. పట్టభద్రులు మొదలైన వారి కోసం ఏర్పాటైన మూడేళ్ల కోర్సులను గురించి, ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రస్తుత పరిస్థితిని గురించి వివరించిన అనంతరం పిపుణులు ఈ క్రింది సిఫార్సులు చేశారు.

5 ఏళ్ల ఇంటెగ్రేటెడ్ కోర్సు ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో జూలై 1967 నుంచి 20 మంది విద్యార్థులతో ఇన్‌స్ట్రుమెంటల్ టెక్నాలజీ కోర్సు ప్రారంభించి, యితర శాఖల్లో తగు సర్దుబాటు చెయ్యడం, వాల్తేరులోని ఇంజనీరింగ్ కాలేజీలో 4వ ప్రవాళికలో 30 మంది విద్యార్థుల చొప్పున, లోహశాస్త్రం, మెటైల్ ఇంజనీరింగ్‌లలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం తిరుపతిలోని ఇంజనీరింగ్ కళాశాలో 1968 నుంచి సీట్ల సంఖ్య 180కి పెంచటం, కాకినాడ ఇంజనీరింగ్ కళాశాలలో 1968 నుంచి సీట్ల సంఖ్యను 180 నుంచి 240కు పెంచటం.,

మూడేళ్ల డిగ్రీ కోర్సులు వాల్తేరులోని ఇంజనీరింగ్ కళాశాలలో 1969—70లో ముప్పులు మంది విద్యార్థులతో మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సులు ప్రవేశపెట్టడం, బి. ఎస్. సి. పట్టభద్రులకు 1969—70 లో 30 సీట్లతో అనంతపురంలోని ఇంజనీరింగ్ కళాశాలలో టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సు ప్రారంభించడం, తిరుపతిలోని ఇంజనీరింగ్ కళాశాలో 1969—70 లో మూడేళ్లడిగ్రీ కోర్సు ప్రవేశపెట్టడం.,

రు. 358 వేలతో కూరగాయల మార్కెట్ విస్తరణ పథకం

గుంటూరు పరిపాలకసంఘం ప్రతిపాదన: బడ్జెట్‌నికై రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూలై 5 : గుంటూరు కూరగాయల మార్కెట్‌లో 1వ అంతస్తు నిర్మాణానికి రు 358 వేల రూపాయలు ఋణం మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ స్థానిక పురపాలక సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. నిన్న సాయంత్రం జరిగిన అత్యవసర సమావేశానికి పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. లంకమ్మ నాయుడు అధ్యక్షత వహించారు.

మురికివాడ నిర్మూలన చేసి దుకాణాలు ఏర్పాటు చేయడానికి రు 152 వేలు, పాత మునిసిపల్ ఆఫీసు భవనంలో దుకాణాల నిర్మాణానికి రు 152 వేలు, సంత మార్కెటు విస్తరణకు రు 50 వేలు ఋణం మంజూరు చేయవలసిందిగా తీర్మానించారు.

గుంటూరు పరిసర గ్రామాల నుంచి పాలు, కూరగాయలు నష్టాలు చేయుటకు, ప్రజల, విద్యార్థుల సౌకర్యార్థం కొత్త బస్సు రూట్లను మంజూరు చేయవలసిందిగా ఆర్. టి. సి. వారిని కోరుతూ తీర్మానించారు. ఈ రూట్లను పురపాలక సంఘమే నిర్వహించాలని ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన మరణ వీగి పోయింది.

పౌర పరిస్థితి

పట్టణంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయినందున, అక్కడ్కడ బియ్యం సరఫరా లేక ప్రజలు యుమయాతనలకు గురి అవుతున్నారని ఆపౌర పరిస్థితిపై జరిగిన చర్చలో పలువురు వక్తలు పేర్కొన్నారు. పురపాలక సంఘమే బియ్యం కోసం ఆందోళన చేయాలని శ్రీ కనపర్తి నాగయ్య చెప్పారు. శ్రీయుతులు వై. తిరుపతయ్య, కె. వెంకటేశ్వర్లు, రావూరి మబ్బారావు, దేవిరాజు వెంకట్రావు, చావలి సూర్యనారాయణ ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు. పట్టణంలో ఆపౌరపరిస్థితినిగురించి కలెక్టర్‌కు వివరించడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

'చండీఘర్‌పై ఫతేసింగ్‌కు ప్రధాని హామీ యివ్వలేదు'

చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 5: చండీఘర్‌ను పంజాబ్‌కే యివ్వడం జరుగుతుందని ఏ సమయంలోనూ, ఏ వ్యక్తి ద్వారా కూడా ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని సంత్ ఫతేసింగ్‌కు ఎలాంటి హామీ యివ్వడం జరుగలేదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక సభలో స్పష్టంగా ప్రకటించారు.

చండీఘర్‌పై మధ్య పరిత్యాన్ని గురించి జన సంఘం సభ్యుడు శ్రీ చాంద్ గోయల్ లేవదీసిన చర్చకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ చండీఘర్ భవిష్యత్తుపై తన మధ్య పరిత్యానికి ఉభయ పక్షాలు అంగీకరించినట్లయితేనే తాను ఆ బాధ్యతను తీసుకోగలనని ప్రధాన మంత్రి ముందుగానే చెప్పారన్నారు.

ప్రధాని మధ్య పరిత్యానికి పంజాబ్ ప్రభుత్వం అంగీకరించిందని, అంటే ప్రధాని ఏ తీర్పు యిస్తే ఆ తీర్పు ఆమోదించడానికి అది సిద్ధ పడినట్లేనని ఆయన అన్నారు.

ఇప్పుడు హర్యానా ముఖ్యమంత్రితో ఈ విషయాన్ని గురించి చర్చించ దలచుకొన్నామన్నారు.

మధ్య పరిత్యానికి ఒప్పుకొని, సమస్యను సురళక పక్షానికి అనుకూలంగా నిర్ణయించగలమన్న భావాన్ని ఆ పక్షానికి కలుగ జేయడం అనేది అర్థరహితమైన ప్రతిపాదన అని ఆయన చెప్పారు.

సంత్ ఫతేసింగ్ యిప్పటికీ యిదే భావంలో ఉన్నట్లయితే పరిస్థితిని అయన సరిగ్గా అర్థం చేసుకొని ఉండక పోవచ్చునని శ్రీ చవాన్ అన్నారు.

ఎగుమతి చేసే ఉన్ని వస్త్రాలపై ఎక్సైజు సుంకం రిబేటు హెచ్చింపు

న్యూఢిల్లీ, జూలై 5 : విదేశాలకు ఎగుమతి చేసే ఉన్ని శాలువలు, హోజియరీ, అండర్ పాంట్లు, రుమాళ్లు మొదలయిన వస్త్రాలలో ఉపయోగించే ఉన్ని నూలుపై సెంట్రల్ ఎక్సైజు సుంకంపై ఇచ్చే అడ్‌హాక్ రిబేటును ఆర్థిక మంత్రి హెచ్చించారు.

రష్యా వ్యవసాయానికి పెట్టుబడిదారి పద్ధతి

మాస్కో, జూలై 5 : తమ ఉత్పత్తి సమస్యలను పరిష్కరించుకోదలిస్తే వ్యవసాయదారులు పెట్టుబడిదారులవలె వ్యవహరించాలని రష్యా కమ్యూనిస్టు పార్టీ నిన్న పేర్కొన్నది.

వ్యవసాయ కూలీలు తామే యజమానులమనుకుని పశుగ్రాసాన్ని జాగ్రత్తగా పోగుచేయాలని పార్టీ పత్రిక ప్రావ్దా పేర్కొన్నది.

కొన్ని సందర్భములలో గడ్డిని కోసి పోగుచేయడం జరుగడం లేదు. తగులపెట్టడంగాని దున్నడంగాని జరుగుతున్నది అని ఆ పత్రిక పేర్కొన్నది.

పెట్టుబడిదారులుగా వ్యవహరించడాన్ని సాధారణంగా ప్రావ్దా కోపగిస్తుంది.

వచ్చే శీతాకాలంలో ఈ అనుకూలతవల్ల పశుగ్రాసం కొరత ఏర్పడే ప్రమాదం గలదని రైతులను హెచ్చరించింది. కాలం గడుస్తూ నష్టాలు తేలికగా పూడ్చడం జరుగదని పత్రిక పేర్కొన్నది.

కాంగోలో విదేశీ సేన

కిన్షాసా రేడియో ప్రకటన

కిన్షాసా, జూలై 5: కాంగోలోని రెండు పెద్ద పట్టణాలయిన కిసంగానీ, బుకావులో శత్రు గాలిగుమ్మటం సైనికులు దిగారని కిన్షాసా రేడియో నేడు ప్రకటించింది.

పదేపదే కిరాయి సైనికులు ఈ రెండు పట్టణాలలో దిగారని రేడియో తెలిపింది.

కాంగో అధ్యక్షుడు జనరల్ మొబుటూ రేడియోలో ప్రసంగిస్తూ కాంగో సమైక్యత ప్రతిత్తి కి ప్రమాదం కల్పించే ఈ దురాక్రమణ చర్యను నివారించవలసిందిగా ప్రపంచ భద్రతా మండలికి, అఫ్రికా పరైక్య సాధన సంస్థకు విన్నవించి కోరారు.

దేశమంతటా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు జయని ప్రకటించారు.

—:o:—

ఏ. జడ్. ఫిజో

కోహిమా, జూలై 5 : తిరుగుబాటు నాగ నాయకుడు ఏ. జడ్. ఫిజో నాగభూమి పర్వతాలలో పాల్గొనేందుకు వచ్చేశారని తిరిగి రావాలని ఉద్దేశపడుతున్నట్లు ఇక్కడ నిర్వహణీయంగా తెలియవచ్చింది.

ప్రస్తుతం లండన్‌లో వున్న ఫిజో యిటీవల భారత హైకమిషనర్‌ను కలుసుకుని భారత్‌కు తిరిగి రావడానికగల అవకాశాలను గురించి అడిగారు.

అయితే అజ్ఞాత నాగ నాయకుల ఇష్టాయిష్టాలపై ఫిజో రాక ఆధారపడివుంటుంది.

—:o:—

శ్రీ విజయ్ కుమార్ పాణి రాజీనామా

ఉత్కళ పి.సి.సి. అధ్యక్షుడు

భువనేశ్వర్, జూలై 5: ఉత్కళప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ విజయ్ కుమార్ పాణి మొన్న సోమవారం నాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజుకు తన రాజీనామాపత్రాన్ని పంపినట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

శ్రీ పాణి రాజీనామాకు కారణం తెలియలేదు. సార్వత్రిక ఎన్నికల తర్వాత ఆర్థిక సంబంధమైన బాధ్యతలు ఎక్కువ కావడం వల్ల ఆయన ఈ చర్యకు దిగి ఉండవచ్చునని పన్ని హిత వర్గాలవారు అంటున్నారు.

—:o:—

సంస్కృత ప్రచార మహాసభలు

గోదావరి పుష్కరం సందర్భంగా ఏర్పాటు

రాజమండ్రి, జూలై, 5: గోదావరి పుష్కరం సందర్భంగా సెప్టెంబరు 16 నుంచి మూడు రోజులపాటు యిక్కడ అఖిలభారత సంస్కృత ప్రచారక మహాసభలు జరుగుతవి.

ఈ మహాసభను జగద్గురు శ్రీ కంచి కామకోటిపీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీస్వామివారు ప్రారంభిస్తారు.

మహాజన సంఘం నివేదిక

ఆగస్టునాటికి అందగలదని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 5: పైనూరు మధ్య రాష్ట్రాల మధ్య గల సరిహద్దు వివాదాన్ని పరిశీలిస్తున్న మహాజనసంఘంవారు ఆగస్టు చివరకు తమ నివేదిక సమర్పించగలమని తెలియజేశారు.

దేశీయాంగ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ఈ సమాచారాన్ని శ్రీ నాథ్‌పాయ్‌కి సమాధానంగా చెప్పారు.

సంఘంవారు ఎలాంటి కారణాలు పేర్కొనలేదని సాక్ష్యాన్ని, పత్రాలను పరిశీలించడానికి నిర్ణయాలకు రావడానికి మరికొంత వ్యవధి పడుతుందని అది సూచించిందని అయన చెప్పారు.

బొగ్గుపై కంట్రోలు రద్దు

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 5 : బొగ్గు పరిశ్రమ వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫారసులు దృష్ట్యా ఏర్పడిన అదనపు భారపు బాధ్యతలను పరిశ్రమ మీద పడకుండా ఉండడానికి వీలుగా బొగ్గుపై కంట్రోలు తొలగించి వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

—:o:—

మహాజన సంఘం నివేదిక

ఆగస్టునాటికి అందగలదని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 5: పైనూరు మధ్య రాష్ట్రాల మధ్య గల సరిహద్దు వివాదాన్ని పరిశీలిస్తున్న మహాజనసంఘంవారు ఆగస్టు చివరకు తమ నివేదిక సమర్పించగలమని తెలియజేశారు.

దేశీయాంగ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ఈ సమాచారాన్ని శ్రీ నాథ్‌పాయ్‌కి సమాధానంగా చెప్పారు.

సంఘంవారు ఎలాంటి కారణాలు పేర్కొనలేదని సాక్ష్యాన్ని, పత్రాలను పరిశీలించడానికి నిర్ణయాలకు రావడానికి మరికొంత వ్యవధి పడుతుందని అది సూచించిందని అయన చెప్పారు.

రాష్ట్ర పణాళికలో కోత

మంత్రి నారాయణరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 5: 1967—68 ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రణాళికా ఖర్చుల్లో కోత పుండగలదని ప్రణాళికా శాఖమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు శాసనసభలో శ్రీ పి. ఎ. సత్యనారాయణరాజు ప్రభృతుల ప్రశ్నకు జవాబుగా చెప్పారు. ఈ కోతను గురించి, ఫలితంగా వాయిదా పడగల పథకాల గురించి ముఖ్యమంత్రి తమ బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించి వున్నారని ఆయన అన్నారు.

ఏయే పథకాలు వాయిదా వేస్తున్నారో, ప్రణాళికలో ఖచ్చితంగా ఎంత కోత ఉంటుందో చెప్పవలసిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆడగ్గా, మంత్రి జవాబు చెప్పలేకపోయారు. ముఖ్యమంత్రి జవాబిస్తూ 1967—68 ప్రణాళిక పెట్టుబడి 74.8 కోట్లు రూపాయలుగ తాత్కాలికంగా నిర్ణయించబడిందని అందుబాటులో వున్న వనరులనుసరించి దీనిపై తుది నిర్ణయం జరుగుతుందని అన్నారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు ఉ॥ 7 : మ॥ 1-50 సా॥7. ఆంగ్లంలో వార్తలు : ఉ॥8: మ॥ 1-30: సా॥ 6 : రా॥9]

శనివారం, జూలై 8

హైదరాబాద్—ఎ

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 సంగీత శిక్షణ 7.45 సుగం సంగీతం. 9.00 ప్రసారసమాప్తి.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 2.00 వాతావరణసూచన 1.40 చిత్రసీమ 2.30 వీణ 3.30 బాలానందం.

సా:—5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడ వలె 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వీరాము సంగీతం 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 వెలుగుబాట 8.10 గాన సుధ 8.40 చిత్రసీమ 9.30 అ.భా.సం. కార్యక్రమం 11,10 జనగణమన.

హైదరాబాద్—బి

(కడప:—333.3 మీ)
(విశాఖపట్నం:—322.6 మీ)

సా:—5.30 నుండి రా:—11.10వరకు

మ:—2.00 చిత్రపటానికి 2.20 లలిత సంగీత్ 2.30 వయోలిన్ 3.00 ప్రసార సమాప్తి.

సా:—8.00 బయోల్ 9.00 ఘజల్, నాట్ 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:— 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.55 వీరాము సంగీతం 7.15 సంగీత శిక్షణ 8.30 వాద్యబృందం. 9.00 ప్రసారసమాప్తి.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి 2.00 వాతావరణసూచన

సా:—5.30 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్యబృందం 6.30 సంటస్‌సులు 7.15 హైదరాబాద్ వలె 7.45 నాటిక 8.00 కల్పలత 8.40 లలిత సంగీతం 9.15 ఢిల్లీ నుండి రిలే 9.30 అ.భా.సం. కార్యక్రమము 11.05 జనగణమన

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.05 తుమ్రీ ఫ్యాడల్‌గల్ 6.35 అరుల్‌వాక్కు 6.45 సంగీతామృతం 9.00 మెల్లిసై 10.15 సంగీత మంజరి 10.30 మధుర గీతం.

మ:—11.55 ప్రాంతీయ సెంబుడిగల్ 1.00 వి. అనసూయ 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం 1.55 వాతావరణసూచన

సా:— 4.10 ముత్తు కుమియల్ 5.00 వీణపు 5.30 కార్మికుల కార్యక్రమము 6.00 వీరాము సంగీతం 6.15 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 నాటిక 9.30 అ.భా.సం. కార్యక్రమము 11.00 వాద్యగోష్ఠి 11.30 పెహాలై 12.00 జనగణమన

మద్రాసు—బి

(211.3 మీ)

ఉ:—6.00 ఎలవె 7.15 సంగీతమంజరి.

మ:—11.55 ఎ వలె 1.00 పాశ్చాత్య సంగీతం.

సా:—5.30 పాశ్చాత్య సంగీం 6.05 ఎలవె 6.45 ఎ వలె 7.15 చిత్రగానం 7.30 గీతమాలిక 8.45 వాద్య సంగీతం 9.15 ఢిల్లీ నుండి రిలే 9.30 పాశ్చాత్య సంగీతం 11.55 జనగణమన.

కొలంబో, జూలై 5: 3 లక్షల మందికి శ్రీలంక పౌరసత్వం యివ్వడానికి కొలంబో ప్రభుత్వం చట్టరీత్యా అంగీకరించడంలో భారతదేశం కూడా లోగడ యీ విషయంలో చేసుకున్న ఒప్పందాన్ని గుణంగా చర్యలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నది.

ఉబ్బసము, మధుమేహమునకు సాటిలేని మందులుకనిపెట్టి అనమాన ఖ్యాతి

గడించిన పుణ్యదంపతులు

శ్రీ చిన్నా బ్రదర్స్ (SE) ఉబ్బసము ఫార్మసీ స్పెషలిస్టులు

శ్రీమతి [illegible] ఉబ్బసము మధుమేహము నిపుణులు

ఉబ్బసము, మధుమేహము నిమ్నాశ్వాసలేదుగుడు, పిల్లి తలంగుడు, పిల్లి ఇబ్బందులు మూసుకు వాడి నీరాటపెడుతు నిరంతరం, ఇంకక్షణము గడుపుకు గడుపుకు వాడి అనేక ఇబ్బందులు పొందుతున్నారు. మేము ఉచితంగా ప్రతి నిత్యము ప్రముఖపత్రికలలో వచ్చినటువంటి ఇయిలను ప్రచురిస్తున్నాము.

మేము మీ రోగమును తగ్గించగలము అని మీకు వ్రాయండి

ఉబ్బసము, మధుమేహము చదువుటలో ప్రవీణులు:

తల్పతరు పార్మసీ [Regd.]

గోదావరిస్టేషనుదిగ్గర, పవ్వులవీధి, రాజమండ్రి-1 (ఏ. పి.)





అక్కోప్రూఫ్ ఉపయోగించి మీ కట్టడములో చెమ్మదనము చేరకుండా చేయండి. సిమెంటుతో మోర్టార్ మరియు కాంక్రీటును తయారుచేయునపుడు సిమెంటు బరువుకు 2% మాత్రమే అక్కోప్రూఫ్ చేర్చితే మీ కట్టడము నిలిచి ఉన్నంత కాలమూ చెమ్మచేరదు, నీరు యింకదు, బూజు పట్టదు!

అక్కోప్రూఫ్ ఉపయోగించి మీ కట్టడములకు పైనుండి క్రిందవరకు వర్షమునుండి రక్షణ కలిగించండి! ఇది ఒక కిలోగ్రాము అట్టపెట్టెలలో మరియు 20 కిలోగ్రాముల డ్రమ్ములలో సులభముగా లభిస్తోంది.

ఇంటెగ్రల్ సిమెంట్ వాటర్‌ప్రూఫింగ్ మిశ్రమములకు ఏర్పరచిన ఇండియన్ స్టాండర్డ్స్ స్పెసిఫికేషన్ ఐ.ఎస్: 2645-1964కు అక్కోప్రూఫ్ సరిపోతుంది.

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.
సిమెంట్ హౌస్, 121, క్వీన్స్ రోడ్, బొంబాయి-1
ఈ క్రింది బ్రాంచీలలో కూడ లభిస్తోంది:
అహ్మదాబాదు . బెంగుళూరు . కలకత్తా . కోయంబత్తూరు . న్యూ ఢిల్లీ
ఇందోర్ . కాన్పూర్ . మద్రాసు . పాట్నా . సికింద్రాబాదు

అక్కోప్రూఫ్
ఎసిసి వారి
సిమెంట్ వాటర్‌ప్రూఫింగ్
తయారు

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

గంటల పంచాంగం

శ్రీప్లవనంగవాసు సం. జ్యేష్ఠ బ. అమావాస్య:
1967 సం. జూలై 7 శుక్రవారం
శుక్ర : అమావాస్య : రా 10.30, ఆర్ద్ర : సా. 7.49. వర్జ్యం : లేదు.
1967 సం. జూలై 8 శనివారం
శని : శుద్ధపాడ్యమి రా. 9.35. పునర్వసు : సా. 7.42 వర్జ్యం : ఉ. 7.45 మొదలు 9.21 వరకు. రా. 3.31 మొ 5.5 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబులకును దా
నొరులకు నవి సేయకుటకి
వరయణము పరమ ధర్మ వర్తనులెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవనంగవాసు సం. జ్యేష్ఠ బ. అమావాస్య
శుక్రవారం

నక్సల్ బరీ

సక్సల్ బరీలో అతివాద కమ్యూనిస్టులలో అతివాదులైన వారికి లొంగుబాటుకు ఇచ్చిన గడువు దాటిపోయింది. కాని బెంగాల్ ప్రభుత్వం మాత్రం ఇంకా మీన మేషాలు లెక్కపెడుతున్నది. అంటు ఈ సక్సల్ బరీ సమస్యను గురించే ఆ ప్రభుత్వం ఒక వైఖరి పెట్టుకొని పని చెయ్యడం లేదు. అద్భుతం జరుగుతున్న పనులకు తలొక రకమైన వ్యాఖ్యానము చేస్తున్నారు. అధికారంలో ఉన్న వారికి కొందరికి ఇది రాజకీయ సమస్య అయితే, కొందరికి వ్యవసాయ భూముల సమస్యగా కనిపిస్తున్నది. మరి కొందరు దీనిని శాంతిభద్రత సమస్య అంటున్నారు. కాని పెకింగ్ రేడియో ఈ ఉద్యమం యొక్క అసలు లక్షణం ఏమిటో చెప్పివేసింది. సక్సల్ బరీ ప్రాంతంలో "స్వతంత్ర ప్రాంతాలు" అని ఏర్పడినట్లు, అద్భుత ఈ దౌర్జన్యోద్యమాన్ని నడుపుతున్న వారిమాటే తప్ప ఇంకో కిరీ మాట ఎంత మాత్రము చెల్లుబాటు కావడం లేదన్నట్లు వార్తలుకూడా వస్తున్నాయి. కాబట్టి ఈ ఉద్యమాన్ని గురించి ఇది ఏదో రాజకీయ సమస్య అని, లేక ఇంకో రకం సమస్య ఏదో అని అందనాలు వేసుకొంటూ కూర్చొని లాభం లేదు. ఇప్పుడు ఆ ఆతివాదులకు పెట్టిన గడువు లోగా వారు లొంగకపోవడంతో, ఇది తరుగుబాటు అయిపోతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఏమి, దేశంలో శాంతి భద్రతలను, దేశం యొక్క భద్రతను సంరక్షించవలసిన బాధ్యతలు కిలవారేమి ఈ సక్సలీ బరీ శిదంతాన్ని ఆ విధంగా మాడవలసి ఉంది. ఆ విధంగా చూచేదానికి పరిష్కారమార్గాలకు అన్వేషించవలసి ఉంది.

ఇప్పుడు పశ్చిమబెంగాల్ మంత్రి మండలి ఈ జౌన్నత్యాలు సాగిస్తున్న అలివాయులకు ప్రజలలో "పుట్టగతులు" లేనివారినిగా చెయ్యాలని నిశ్చయించింది. అంటే వారిని ఏకీతులను చేసి, వారి మాట చెల్లకుండా చూసి, వారి సికీటా యింపు చేసి పరిస్థితిని అదుపులోనికి తీసుకురావాలని యోచిస్తున్నదన్న మాట. ఈ కార్యాన్ని ఎట్లా సాధించేది ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పరిపక్వత చర్యలతో నర్దుబాటు అవుతుందా?

పద్ధతులు చెప్పి, వాటి ప్రకారం విచక్షణను వినియోగించి వ్యవహరించే అధికారాన్ని పోలీసు అధికారులకు ఇచ్చామన్నారు. అయితే ఆ చెప్పిన "నడిపవలసిన పద్ధతు" లేమో మాత్రం ఆయన వివరించలేదు. ఇక ఈ దౌర్జన్యాలను చేసే అతివాదులను "కిటాయింపు" చేసేందుకు గాను మంత్రిమండలి నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్న "కొత్త" చర్యలలో కొత్త ఏమీ కనిపించడం లేదు. భూమి సంస్కరణల పని తొందర చెయ్యడం, భూముల సంపిణీ మొదలైన ఆలోచనలు ఆది నుంచీ ఉన్నవే. పోలీసు బలాలను అధికం చెయ్యడం, అవసరమైన చోట్ల గస్తీలు ఏర్పాటు చెయ్యడం కొత్త విషయాలు కావచ్చు.

కాని ఈ వ్యవహారం పోలీసు శిబిరాలను అధికం చేసినంత మాత్రంచేత, అవసరమైనచోట్ల గస్తీలను ఏర్పాట్లు చేసినంత మాత్రం చేత సర్దుబాటు కాగల వ్యవహారంగా కనిపించడం లేదు. ప్రభుత్వం అతివాదులను లొంగవలసిందని శీముఖం ఇచ్చిన అనంతరం జరిగిన సంఘటనలనుచూస్తే, ఇది ఏదో అనంతృప్తితో, ఏదో సామాన్యపు కొర్కెలతో ప్రారంభంచేయబడిన ఉద్యమంగా కూడా కనిపించదు. అంతేగాక ప్రభుత్వం అంటే ఆ అతివాదులకు గౌరవం ఉన్నట్లు కూడా తోచడం లేదు.

అందువల్లనే ఆ సక్సల్ బరీ ప్రాంతాలనుంచి జనం సురక్షితప్రాంతాలను పారిపోయి వస్తున్న ఉదంతాలను గురించిన వార్తలుకూడా వస్తున్నాయి. అసలు ఈ ఉద్యమాన్ని చైనా రెచ్చగొడుతున్న అభిప్రాయం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వారి మనస్సుకు వచ్చిందో లేదోగాని, కేంద్ర ప్రభుత్వం వారికిమాత్రం అది విధంగా తోస్తున్నట్లు భావించవలసిన పరిస్థితి అద్భుత ఉంది. జూన్ 28 న, జూన్ 30 న పెకింగ్ రేడియో ప్రసారాలను గురించి భారత ప్రభుత్వం వ్యక్తంచేసి ఉన్న అభిప్రాయంలో ఈ వంగతి స్పష్టంగా విదితం అవుతున్నది "పశ్చిమ బెంగాల్‌లో సక్సల్ బరీలోని పరిస్థితులను వర్ణిస్తున్నట్లు చేసిన ఈ ప్రసారాలలో నిజానికి ధర్మయుక్తంగా ఏర్పడిన, రాజ్యాంగ ధర్మవిహితమైన ఈ దేశంలోని ప్రభుత్వంపైన సాయుధ దోరాటాన్ని బహిరంగంగా రెచ్చగొటడమే ఉన్నది" అని చైనా అందజేసిన అభిప్రేషణ పత్రంలో పేర్కొన్నారు. అంటే సక్సల్ బరీలో జరుగుతున్న పనుల యొక్క అసలు స్వరూపాన్ని భారత ప్రభుత్వం వారు భగ్నాంతరంలో వివరించారు.

అంతేగాక చైనా ఎత్తుగడల రహస్యాన్ని గూడా ఈ అభిప్రేషణ పత్రంలో పేర్కొన్నారు. ఈ దృష్ట్యా చూస్తే సక్సల్ బరీ ఉదంతం ఏదో చెడురూపు జరుగుతున్నది కాదని, కమ్యూనిస్టులలో ఒకానొక వర్గం ఒక్క భారత దేశంలోనే గాక; సకల ఆసియా రాజ్యాలలో తిలపెట్టిన భారీయెత్తు ఎత్తుగడలలో భాగమని, ఈ ఎత్తుగడల వెనుక చైనా ఉన్నదని నిశ్చయం అవుతూ ఉన్నది. ఇట్టి ఈ ఉద్యమం మీద మేషాలు లెక్కపెట్టే పద్ధతి చర్యలతో సర్దుబాటు అవుతుందా?

మార్క్సిస్టులకు ప్రతిగా ప్రజాభిప్రాయ సేకరణ

పి. ఎస్. పి; ఎస్. ఎస్. పి ల నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 5 : పశ్చిమబెంగాల్‌లో అతివాదకమ్యూనిస్టులు కొనసాగిస్తున్నదుర్మార్గ చర్యలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని ప్రజాసోషలిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీలు నిర్ణయించాయి. పశ్చిమబెంగాల్ యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలోనుంచి తొలగిపోయిన పార్టీ ప్రతినిధులు బయటకువచ్చి ప్రశ్నే లేదని గూడా రెండు పార్టీల నాయకులు పేర్కొన్నారు.

పి. ఎస్ పి. నాయకులు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ, శ్రీ ఎస్. ఎం. బనర్జీ (పార్లమెంటు సభ్యులు) నేడు ఢిల్లీలో పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, అతివాద కమ్యూనిస్టులు, — పెకింగ్ అధికారులైన మావోయిస్టులు జరుపుతున్న చర్యలను ప్రతిఘటించి రాష్ట్రప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని కోరారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విరిరువురు తీవ్రంగా ప్రతిఘటిస్తూ, తిరిగి అటు కాంగ్రెసుపాలన ఏర్పడే సమస్యే లేదని అన్నారు.

తమ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ విపరీతమైన లాబీలతో వున్నారని శ్రీ గుప్తా అన్నారు. అయితే పేరుమైన కాంగ్రెసు పాలనను తిరిగి అర్థాన్ని విధింపబడటం ఆయనకు యిష్టం లేదు అని ఆయన అతి జాగ్రత్తలో [illegible] పేకింగ్ అధికారుల చర్యలు మితిమీరిపోయినందున ముఖ్యమంత్రి [illegible] కోల్పోతున్నట్లు యిటీ [illegible] అయినట్లు కలుసుకొన్న శ్రీ గుప్తా పేర్కొన్నారు.

జైచైనా, జైమావో అని నినాదాలుచేసే తివాదులు

మావోవర్గంలో చైనాదోరణిని బహిరంగంగా బలపరుస్తున్న అతివాద కమ్యూనిస్టులను పి. ఎస్. పి. నాయకులు నిశితంగా విమర్శిస్తూ, అతివాద కమ్యూనిస్టులు, మావోకుజై చైనాకుజై, రెడ్‌గార్డ్‌లకుజై అని నినాదాలు చేస్తున్నారనీ, సక్సల్‌బరీ మంత్రి వియత్నాంగా పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు.

పెకింగ్ భక్తులు విషయమై తీవ్రచర్యలు గైకొనకపోతే దేశభద్రతకే ముప్పు తప్పదని వారు హెచ్చరించారు.

జూలై 10 నుంచి 14 వ తేదీవరకు పి. ఎస్. పి. నాయకులు శ్రీ ద్వివేదీ, శ్రీ నాథ్ పాయ్, ఎస్. ఎస్. పి. నాయకులు శ్రీ మధు లిమాయే, శ్రీ ఎస్. ఎం. జోషి పశ్చిమబెంగాలులో పర్యటించగలరనీ, పరిస్థితిని గురించి ముఖ్యమంత్రితో చర్చించగలరనీ వారు చెప్పారు.

ఎస్ ఎస్. పి విధానం

పశ్చిమబెంగాల్ మంత్రివర్గంనుండి తమ పార్టీ ప్రతినిధులు ఉపసంహరించబడరనీ, అయితే అతివాదుల దుర్మార్గ చర్యలకు ప్రతిగా ప్రజాభిప్రాయ సేకరణకు తమపార్టీ పూనుకొంటుందనీ, సంయుక్త సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్పీబకడా నేడు బొంబాయిలో విలేకరులతో చెప్పారు.

అక్టోబర్‌లో జరుగనున్న ప్రాంతాలలో అతివాద కమ్యూనిస్టుపార్టీ సభ్యులు 20 రాజకీయ హత్యలు చేశారని ఆయన చెప్పారు. న్యాయమైన కార్మిక, కర్షక సమస్యల విషయంలో పోలీసుల జోక్యం తగదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన నిర్ణయం పోలీసులను నిస్పృహులను చేసినందునలయిన అన్నారు.

సక్సల్‌బరీ ప్రాంతంలో కేంద్రం జోక్యం చేసుకొనటాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని గూడా ఆయన చెప్పారు.

సక్సల్ బరీలో 'రైతు విప్లవం'

చైనాకితాబు: తిరుగుబాటును ప్రోత్సహిస్తూ ప్రకటన

హాంకాంగ్ జూలై 6 సక్సల్‌బరీలో విప్లవకర రైతులు సాయుధ విప్లవం జరుపుతున్నారని ఈ సంఘటనలు భారత్ గడ్డపై మావో ఆలోచనలకు మెరుపు లాంటివని పెకింగ్ రేడియో నిన్న ప్రకటించింది.

భారతీయ అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపేందుకు భారత కమ్యూనిస్టుపార్టీలోని విప్లవకారులు కొన్ని గ్రామాలలో పాయుధదళాలు ఏర్పాటుచేసి భూస్వాములనుంచి ఆహారధాన్యాలు, ఆయుధాలు స్వాధీనపరచుకొని ప్రజాకోర్టులు స్థాపించి స్థానికంగా పుట్టి అభివృద్ధివిరోధకులను శిక్షిస్తూ, ప్రభుత్వ దళాల దాడులను ప్రతిఘటిస్తున్నారని ఈ రేడియో పేర్కొన్నది.

దీన్నిబట్టి భారత దేశంలో కూడా మహత్తరమైన ప్రజా విప్లవం ప్రారంభమవుతున్నట్లు భావించవచ్చునని వ్యాఖ్యానించారు.

భారత కమ్యూనిస్టు పార్టీలోని విప్లవకారుల నాయకత్వాన భారతలో విప్లవపోరాట ప్రాంతం స్థాపించబడుతుందని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్ డెయిలీ' వ్రాసింది. ఈ విప్లవ నాయకులు పార్టీపై రివిజనిస్టుల అదుపును ప్రద్దంగా కొట్టారని పేర్కొన్నది.

భారతవిప్లవజయాపజయాలు అక్కడివారు ఎన్నుకునే మార్గంపై ఆధారపడి వుంటుందని, గ్రామీణ ప్రాంతాలలో విప్లవ కేంద్రాన్ని స్థాపించి క్రమంగా నగరాలకు వ్యాపించవలసి వుంటుంది మావో సే — తుంగ్ చైనాకు సూచించారని 'పీపుల్ డెయిలీ' సంపాదకీయంలో వ్రాసింది.

భారత దేశంలో అధిక సంఖ్యాకులు రైతులు కనుక వారు ఐక్యమైతే వారు దేశంలో విప్లవం తీసుకురాగలరని వారు ఎంతటి శక్తిగల శత్రువునైనా ఒడించగలరని ఈ పత్రిక పేర్కొన్నది.

భారతీయ కాంగ్రెసుపార్టీ అభివృద్ధి నిరోధక ప్రభుత్వం కారణంగా రైతులు విప్లవాన్ని ప్రారంభించడం అనివార్యమైందనీ, కాంగ్రెసు ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి అమ్ముడు పోయిందనీ ఈ పత్రిక అన్నది.

——:o:——

ప్రధాని విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

న్నాను. ప్రభుత్వాలను కూల్చడం నాకున్న ఆసక్తి నాకు లేదు. అభివృద్ధికుంటి కొనసాగేందుకు చిత్తశుద్ధితో సహకరించడమే మా లక్ష్యం. ఈ విషయంలో మేము శక్తి వంచన లేకుండా కృషి చేస్తాము.

ఎరువుల అధికోత్పత్తి

దేశంలో ఎరువుల ఉత్పత్తిని ఇతోధికం చేసి ఆహారధాన్యాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు ఎరువులు సరిగా సరఫరా చూసి పారిశ్రామిక పథకాలలో క్రిమి సంహారక ఔషధాలు వ్యవసాయక యంత్రాలు పంపుపెట్టు మొదలైనవాటి ఉత్పత్తికి ప్రాధాన్య మివ్వాలి.

ముఖ్యమంత్రులు సమావేశం చేసి నిర్ణయాలు సిఫారసులను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా కృషి చేయడం ద్వారా మాత్రమే ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని అదుపు చేయడం సాధ్యమవుతుందని సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో స్వయం సమృద్ధి సాధన కు పునాదులు వేయగలమని నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను."

గత సార్వత్రిక ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రుల సమావేశం జరగడం ఇది రెండవసారి. ఈ యేడాదిలో కొత్తవ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు తీసుకోదగు చర్యలను ఈ సమావేశంసూచిస్తుంది.

వివిధ రాష్ట్రాలలో రేషనింగు అమలుజరుగుతున్న తీరును, దానిలోని చిక్కులను గురించి కూడా ఈ సమావేశం పరిశీలిస్తుంది.

నేటి సమావేశంలో వ్యవసాయ రంగం సమస్యలపైనే పూర్తిగా చర్చిస్తారు. ప్రొక్యూర్‌మెంట్ పుల్‌గత, వ్యవసాయ పథకాల అమలు యంత్రాగాన్ని పటిష్టం చేయడం వంటి సమస్యలపై కూడా చర్చిస్తారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

తొలుత కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రసంగిస్తూ భూసంస్కరణలను సత్వరంగా అమలు పరచవలసిన అవసరాన్ని రాష్ట్రాలు గుర్తించాలని ముఖ్యంగా కవులుకు స్థిరత్వం ఏర్పడగలడానికి భూ కమతాలు ఖండాలుగా కాక సద్యోగికి అనుగుణంగా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ చర్యలు తీసుకోడం బాగు జరిగితే ఆధికోత్పత్తి సాధనకు రైతులకు అవరోధం కలుగుతుందని అందుచేత అందుబాటులో వున్న వనరుల మేరకు రాష్ట్రాలు ఈ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని అయన కోరారు.

భూసంస్కరణల అమలుపరిచి సూచిస్తూ పేదలతోపాటు, వ్యవసాయోత్పత్తుల అభివృద్ధికి చిన్న నీటిపారుదల పథకాలకు ప్రాధాన్యమివ్వాలని మంత్రి చెప్పారు.

ఇందువిమిత్తం రాష్ట్రాలు అధికార అనధికార సంస్థలనంచి పూర్తి సహాయం పొందడానికి ప్రయత్నించాలని, ఈయేడాదిలో చిన్న నీటిపారుదల పథకాలక్రింద 35 లక్షల ఎకరాలను సాగులోని తేవాలని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ఇదివరకే సూచించిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నారు.

అధికోత్పత్తి సాధనకు రహస్యమైన ఎరువులు వినియోగిస్తున్నప్పటికీ ఆయారాష్ట్రాలుస్థానిక ఎరువులనుకూడా అభివృద్ధి చేయాలని సూచించారు.

పెద్ద రైతులకు ఉపయోగపడే ప్రస్తుత వ్యవసాయాభివృద్ధి పథకాలను మార్పు చేయాలని, ఇందువిమిత్తం వంటమ అభివృద్ధిచేసే కార్యక్రమానికి బదులు, ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేసే పథకాలను రూపొందించాలని, దీనివల్ల సన్నకారు రైతులకుకూడా ప్రయోజనకరంగా వుంటుందనిఆయన సూచించారు.

అధికోత్పత్తి సాధనకు రైతులకు పనియు పడే నిమిత్తం రాష్ట్రాలు, తగు పథకాలు సంస్థలను ఏర్పాటు చేయాలనిఆయనసూచించారు.

అదే విధంగా రైతులకు పశాలలో పరపతి సౌకర్యాలు, మేలిరకం విత్తనాలు లభించడానికి గాను అవసరమైతే కొత్త సంస్థలను స్థాపించాలన్నారు.

సహకార పరపతి పథకాలను పటిష్టం చేయాలని ఆయన సూచించారు.

విజయవాడవిద్యార్థి నిరాహారదీక్ష

విజయవాడ, జూలై 6 : స్థానిక ఎస్. ఆర్. ఆర్., సి. వి. ఆర్. గవర్నమెంటు కళాశాల బి. ఎ. లాలిసంవత్సరం విద్యార్థి శ్రీ కె. వి. రాధాకృష్ణ వయస్సు 18 నాల్గవ రోజే ఉదయం మంచి కళాశాల గేటు వద్ద నిరాహారదీక్ష ప్రారంభించారు. అటం డెన్సు కొరతవల్ల ఈ విద్యార్థిని డీబార్ చేశారు. మినహాయింపును అభ్యర్థిస్తూ ఈ విద్యార్థి చేసిన ప్రయత్నాలు విఫలమైనందున ఈ దీక్ష పూనినట్లు తెలుస్తున్నది.

అధికార భాషగా తెలుగు అమలు

పరిశీలనకు కమిటీ త్వరలో ఏర్పాటు కాగలదట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 : శాసన సభ ప్రస్తుత సమావేశం వాయిదాపడే లోపున రాష్ట్రంలో తెలుగు అధికారభాషగా అమలు జరుగుతున్న తీరును పరిశీలించ నారికై ఒక కమిటి నియామకం జరుగగలదని ఇవేళ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియజేశారు.

కమిటీలో సభ్యులుగా ఉండదగిన సభ్యుల తమ పేర్లను ప్రభుత్వానికి తెలియచేయవలసిందని ఆయన సభ్యులను కోరారు.

చట్ట ప్రయోజనాలకు సంబంధంలేని ఇతర అవసరాల నిమిత్తం కొన్ని శాఖలలో తెలుగును అమలుచేయటం జరిగిందని శ్రీ నారాలాల గోపాలకృష్ణయ్య తదితరులు అడిగిన ప్రశ్నలకు జవాబుగా ఆయన తెలియచేశారు.

తెలుగు టైప్‌రైటర్‌కు సాంకేతిక నిపుణుల కమిటీ సిఫార్సు చేసిన కీబోర్డును ప్రభుత్వం గుర్తించిందనీ, ఇప్పుడు ప్రభుత్వ పరీక్షలలో నిర్బంధించబడిన కొందరు టైపిస్టులకు తెలుగు టైపురైటింగ్‌లో శిక్షణ నిచ్చే పథకం ఒకటి ప్రభుత్వ పరిశీలనలో వుందనీ శ్రీ ఆర్ సత్యనారాయణ తదితరుల ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

ప్రణాళికేతర వ్యయంలో 10 శాతం పొదుపు అనేది ఆస్పత్రులలో మందులకు రోగుల ఆహారానికిపరిమితంచేయబడిందని శ్రీ పి. వెంకటసుబ్బయ్యకు సమాధానంగా మంత్రి చెప్పారు.

నెల్లూరు జిల్లా, మార్కాపురం పేట తాలూకాలోని కొరవారి క్షేత్రం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగాని, లోకలు ఫండు డిస్పెన్సరీగాని నెలకొల్పే ప్రతిపాదన లేదని తెలియజేశారు.

——:o:——

న్యూ ఢిల్లీ, జూలై 6—సంగీత నాటక అకాడమీకి ఉపాధ్యక్షులుగా శ్రీ కె. పి. ఎస్. మీనన్‌ను అకాడమి కొత్త సర్వసభ్య మండలి వారు ఎన్నుకున్నారని కార్యదర్శి డాక్టర్ సుజేష్ అవస్థి మిత్ర ప్రకటించారు. ఈఉపాధ్యక్ష పదవిలో శ్రీ మీనన్ అయిదు సంవత్సరాలు ఉంటారు. ఈయన లోగడ రష్యాలో భారత రాయబారిగా వ్యవహరించారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని గత సంవత్సరం అకాడమికి అధ్యక్షురాలినిగ నామినేట్ చేశారు.

సక్సల్బరీలో శాంతిస్థాపనకై అధికారులకుపూర్తిఅధికారాలు

పశ్చిమబెంగాల్ మంత్రివర్గం నిర్ణయం: గటిచర్యలకు మార్క్సిస్టుల వ్యతిరేకత

కలకత్తా, జూలై 5 : సక్సల్బరీ, భారీబారి, నక్సల్‌బేరీ ప్రాంతాలలో తీవ్రవాదులు, ప్రతిపక్షవాదులు అవాంఛనీయ చర్యలకు దిగకుండా చర్యలతీసుకోవటానికి డార్జిలింగ్ అధికారులకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పూర్తిగా అధికారాలు యిచ్చింది.

రాష్ట్ర మంత్రివర్గం రెండుదఫాలుగా జరిపిన సమావేశాలలో 7 గంటలసేపు జరిగిన చర్చల అనంతరం తీవ్రవాదులను వేరుచేసి ఆ ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడటానికి స్థానిక అధికారులకు అధికారం యిచ్చింది.

భూసంస్కరణల కార్యక్రమం, భూమి పంపిణీ కార్యక్రమం చురుకుగా సాగిపోవాలని మంత్రివర్గం ఒక నిశ్చయ తీర్మానం చేసింది. భూమిపంపిణీ సంఘాలు తమ కార్యక్రమాలను త్వరితం చేయాలనీ, వీరి కార్యక్రమాలకు ఆత్మరక్షణగా ప్రచారం లభించవలేయాలనీగూడ మంత్రివర్గం నిర్ణయించింది.

అవసరమైన ప్రాంతాలలో పోలీసుగస్తీ చర్యలు ఎక్కువ చేయాలనీ, తీవ్రవాదులకు సంబంధమైన ప్రదేశాలలోగూడ యీ చర్యలు అధికం చేయాలనీ మంత్రివర్గం ఆదేశం యిచ్చింది.

144 వ సెక్షన్‌ను తీవ్రంగా అమలు చేయవలసిందిగా స్థానిక అధికారులకు ఆదేశాలు యిచ్చారు. అయుధాలు ధరించి వంచరించే వారిపై చర్యతీసుకోవలసిందిగా ఆదేశాలు యిచ్చారు.

మంత్రివర్గ సమావేశం అవంతరం విలేకరులతో మాట్లాడుతూ, కానూ సన్యాల్‌పై వారెంటు జారీకాలేదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, సమాచారమంత్రి శ్రీ సోమనాథ్ లాహిరీ పేర్కొన్నారు.

సక్సల్బరీలోని పరిస్థితిని గురించి వేరు డార్జిలింగ్‌నుండి వచ్చిన పోలీసు డిప్యూటీ కమిషనర్ ముఖ్యమంత్రికీ, మంత్రివర్గానికి వివరించారు. సక్సల్బరీలో వేరు అవాంఛనీయ సంఘటనలు ఏవీ జరగలేదని రాష్ట్ర వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

గటి చర్యకు [illegible] సుముఖత : అతివాదుల వ్యతిరేకత

సక్సల్బరీలో శాంతిస్థాపనకై గట్టిచర్యలు తీసుకొనటానికి మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి సుముఖత అజయ్ ముఖర్జీ వెల్లడించగా, అతివాద కమ్యూనిస్టు సభ్యులు వ్యతిరేకించారనిఅధికార్వర్గాలద్వారాతెలుస్తున్నది.

తీవ్రవాదులు లొంగిపోటానికి పెట్టిన గడువు నిన్న అర్ధరాత్రితో తీరిపోయినప్పటికి యింకనూ ఎవరూ లొంగిపోలేదనీ, పోలీసులు ఎటువంటిచర్యకైనా కొనటులేదనీ తెలుస్తున్నది.

సక్సల్బరీ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో తీవ్రవాదులు ప్రత్యేకంపన్న ఏకారంగనుక సర్పాలు. చేశారు. బహిరంగసభ అవంతరం పెద్ద పూరేగింపు జరిగింది.

వివిధ ప్రాంతాలలో తీవ్రవాదులు సభలు జరుపుతున్నట్లు సిలుగురినుండి అందిన వార్తలవలన తెలుస్తున్నది.

ఇది యిలా వుండగా, సక్సల్బరీలోనాభూమి పంపిణీ సంఘం సమావేశం చేసి జరుగలేదు. ఆ సమావేశానికి పోజరైతే ఆవదలు తప్పవని తీవ్రవాదులు బెదిరిస్తున్నందువల్లనే రైతులు ఆ సమావేశాలకు పోజరు కావటంలేదట.

మద్రాసు అగ్నిప్రమాదాల్లో "అదృశ్యహస్తం:" ఒకవదంతి

అగ్ని బాధితులకు తలదాచుకోవడానికి వసతి కల్పన: రక్షణకు ముఖ్యమంత్రి హామీ

మద్రాసు, జూలై 6 : గత కొద్దిరోజులుగా నగరంలో జరిగిన అగ్నిప్రమాదాలలో ఏదో అదృశ్య హస్తం ఉన్నట్టుగా గోచరిస్తున్నదని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని పోలీసు ఇన స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. వి. అరుల్ విన్న పేర్కొన్నారు.

అగ్నిప్రమాదాలలో ఇళ్ళు కోల్పోయిన వారికి తలదాచుకోవడానికి తాత్కాలికమైన వసతికోసం చెన్నపట్టణంలోని కార్పొరేషన్ పాఠశాలలకు వేడు రేపు సెలవులు ఇచ్చారు. అగ్నిప్రమాదంవల్ల వందలాదిప్రజలు నిరాశ్రయులయినారు.

అవడినుంచి రెండు పాయుధ పోలీసు దళాలను పిలిపించడం జరిగింది వివిధ ప్రాంతాలలో వారిని ఉంచడం జరిగిందని పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. వి. అరుల్ గతరాత్రి పొద్దుపోయిన తరువాత పి. టి. ఐ. విలేఖరితో పేర్కొన్నారు. నేటినుంచి పౌరాంగార్డులు కూడా పని చేస్తున్నారు.

పోలీసు ఇనస్పెక్టర్ జనరల్, పోలీసు కమిషనర్ శ్రీ ఎం. సింగారవేలు ఇప్పుడిక్కి గురయిన వివిధ ప్రాంతాలకు గతరాత్రి వెళ్ళి మరికి వాడంవారికి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అనుమానంపై 10 మందిని పోలీసులకు స్వాధీనం పరచడం జరిగిందని వారిని విచారణలోనే ఉంచడం జరిగిందని శ్రీ అరుల్ చెప్పారు. వారిని ప్రశ్నించడం కోసం విచారణలో ఉంచడం జరిగింది.

గృహదాహానాలకు బాధ్యులయినవారిని కనుగొనడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై గతరాత్రి చెప్పారు. డి. ఎం. కె. పార్టీ పాలనభూతిపరులపై వగడిర్చుకోవడానికి ఈ విధ్వంసకాండలు జరుగుతున్నట్టుమరికి వాడంవారు విశ్వసిస్తున్నారని శ్రీ అన్నాదురై అన్నారు. భీతావహులు కావద్దని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

జూన్, జూలైలలో అగ్నిప్రమాదాలు అసాధారణమైన అంశాలుకావని, గతసంవత్సరం జూన్‌లో 67, జూలైలో 30 అగ్నిప్రమాదాలు జరిగాయని, ఈ సంవత్సరం జూన్‌లో 47 ప్రమాదాలు జరిగాయని శ్రీ సింగారవేలు అన్నారు.

ఇప్ప అగ్నిప్రమాదానికి గురయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి శ్రీఅన్నాదురై, పర్క్సు మంత్రి శ్రీ కరుణానిధిలు సందర్శించారు. పోలీసు ఐ. జి. శ్రీ అరుల్ పోలీసు కమిషనర్ శ్రీ సింగారవేలులు వీరివెంట ఉన్నారు.

శాసనసభలో వాకౌట్

గతవారంలో నగరంలోని మురికివాడలలో అగ్నిప్రమాదాలకు బాధ్యులయినవారిని కనుగొనడానికి న్యాయవిచారణ జరిపించడానికి ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై తిరస్కరించినందున మద్రాసు శాసనసభలో 50 మంది సభ్యులుగల కాంగ్రెసుపార్టీవారు అనుమతి కూడుకుంగా సభనుంచి నిష్క్రమించారు.

ముఖ్యమంత్రి అన్నాదురైకి ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. జి. కరుతిరువన్‌కు వాగ్వివాదం జరిగింది.

గతవిన్నికలలో డి. ఎం. కె. కీలోటుచేసినందుకు మురికివాడల వారిపై కసితీర్చుకోవడం జరుగుతున్నదని ప్రజలు విశ్వసిస్తున్నట్లు శ్రీ అన్నాదురై చేసిన ప్రకటనపట్ల శ్రీ కరుతిరువన్ తమ అభ్యంతరాన్ని తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెసుపై నిందమోపబడేసేనని తాను భావిస్తున్నా నన్నారు.

తాను ఏ పార్టీపేరు చెప్పలేదని బాధితులు చెప్పినదాన్నే చెప్పానని శ్రీ అన్నాదురై అన్నారు. అధవా తాను కాంగ్రెసును ఉద్దేశించినా పార్టీ నిర్ణయం తీసుకున్నట్లుగా గాని, కామరాజ, భక్తవత్సలం, కరుతిరువన్‌లవంటి నాయకులకు తోక్కం ఉందని అర్థం చేసుకోరాదన్నారు.

బాధ్యతగల ఏ నాయకుడు లేదా పార్టీ ఈ విధ్వంసకాండలపట్ల తోక్కం పెట్టుకోదన్నారు.

——:o:——

స్టేట్ బ్యాంకులో దొంగతనం

విజయనగరంలో యువకుని అరెస్టు

విజయనగరం, జూలై 6—స్థానిక స్టేట్ బ్యాంకులోనుంచి 11 వందల రూపాయల విలువగల కరెన్సీ నోట్లను తీసుకొని పారిపోతున్న 20 సంవత్సరాల యువకుని ఒకనిని పోలీసులు ఇవేళ పొద్దున వట్టుకొని నిర్బంధించారు.

తాను మద్రాసులో తాంబరంకి చెందిన విద్

అవీ - ఇవీ - అన్నీ

బెర్లిన్ చిత్రోత్సవాలు

భారత్ నుంచి కథాచిత్రం రానందుకు నిర్వాహకుల విచారం

బెర్లిన్‌లో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు గత శుక్రవారంనాడు ప్రారంభమయ్యాయి. 16 సంవత్సరాలలో మొదటిసారిగా భారతదేశం నుంచి కథాచిత్రమేదీ ఈసారి ఈ ఉత్సవాలకు రాలేదు.

ఇందుకు చిత్రోత్సవ నిర్వాహకసంఘం వారు విచారాన్ని వ్యక్తంచేశారు.

1950లో బెర్లిన్‌లో తొలిసారిగా అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు ప్రారంభమయినపుడు, కథాచిత్రాలను ప్రధాన చిత్రాలను అధికంగా పంపిన దేశాలలో భారతదేశం ఒకటి. ఆనాటి నుంచి ఈ నాటివరకు కూడా భారతదేశం ప్రతిసారీ తన చలన చిత్రాలను ఈ పోటీలకు పంపుతోంది., ఈ ఏడాది భారతదేశం నుంచి "చిత్రకారుని కళ్ళతో (మూడండి)" అనే డాక్యుమెంటరీ మాత్రం ఈ పోటీలకు వచ్చింది.

జపాన్ గత ఏడాది ఈ ఉత్సవాలలో పాల్గొనలేదు. కాని ఈ ఏడాది మాత్రం మిచియో అరతామా, యోషికోకయామాలతో నొబొమాసకమూరా తీసిన "ప్రణయం మూడు రూపాలు"అనే కథాచిత్రాన్ని పంపింది.

యుగోస్లావియా 10 సంవత్సరాల అనంతరం "కల", "ఎలుకలు" అనే రెండు కథాచిత్రాలను, రెండు డాక్యుమెంటరీలను పంపింది. 1957 లో మార్షల్ టిటో తూర్పు జర్మనీని దవ్యత్యరీత్యా గుర్తించడంలో పశ్చిమ జర్మనీ ప్రతికారచర్యగా యుగోస్లావియాతో తన దవ్యత సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నది. దీనితో చలన చిత్రోత్సవాల నిర్వాహకులు కూడా అప్పటినుంచి యుగోస్లావియా పేరును తీసివేశారు.

అరబ్ దేశాలు మూడు సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను బహిష్కరిస్తున్నాయి. ఈ ఏడాది టునీషియా మాత్రం ఒక డాక్యుమెంటరీతో పాల్గొంటున్నది.

దక్షిణ అమెరికా దేశాలలో బ్రెజిల్‌కూడా ఈ ఏడాది ఉత్సవాలలో పాల్గొనడం లేదు. ఇటలీ, ఫ్రాన్సులు రెండేసి చిత్రాలు చొప్పున పంపాయి.

కథాచిత్రాలను కొత్తగా పంపిన దేశాలలో బెల్జియం, హాలెండులు వున్నాయి. సోవియట్ కూటం రాజ్యాలనుంచి అసలు ఎంట్రీలే రాలేదు.

"మరపురాని కథ"లో కాంచన

తెలుగులో "భామా విజయం"

భారతీయ హాస్యం ఎంత మాధుర్యం

తమిళంలో విజయవంతంగా పోయినట్లు చెప్పబడుతూ ఉన్న భామా విజయం అనే సాంఘిక చిత్రాన్ని తెలుగులో పునర్ నిర్మించడం జరుగుతున్నది.

తమిళచిత్రానికి కథ దర్శకత్వం అందజేసిన కె. బాలచందర్ తెలుగు చిత్రానికి పోట్‌గ్రాఫి నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం జెమినీలో షూటింగ్ జూన్ ఆఖరి వారంలో ప్రారంభించారు.

ఇందులో సూపర్ జానకి నటించనున్నది. కాంచన, జయంతి కూడా నటిస్తున్నారు. రాజశ్రీ, శ్రీకాంత్‌లు తమిళంలో నటించారు. వారివారి పాత్రలను తెలుగులో కూడా నిర్వహిస్తారు.

ఇందులో ముగ్గురు అన్నదమ్ములుంటారు అందులో యీ నేపథ్యం, సుందరరాజన్, ముత్తురామన్, నాగేష్‌లు పోషించారు. తెలుగులో వారికి బదులుగా నాగభూషణం, రామకృష్ణ, చలంలు నటిస్తారు. ఎస్. వి. రంగారావు తండ్రిపాత్ర వేస్తారు.

ఈ చిత్రానికి తెలుగులో రెండు పాటలు కూడా అప్పుడే రికార్డింగు చేశారు.

ఈ సాంఘిక చిత్రానికి సంగీతం ఎం. ఎస్ విశ్వనాథన్, నేపథ్య గాయకులు పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, ఎస్. జానకి.

అజిత్ సింగ్ కూడా సినిమాల్లో ప్రవేశం

దారాసింగ్ కుస్తీల్లో చాలా పేరు పొందాడు. హిందీ సినిమాల్లో చేరి స్టంటుహీరోగా పేద్దపేరు సంపాదించుకున్నాడు. ఇప్పుడు సినిమాలో వస్తాడు అజిత్‌సింగ్ కూడా హిందీ సినిమాల్లో స్టంటు హీరోగా నటిస్తున్నాడు. అజిత్‌సింగ్ కొన్ని తెలుగు సినిమాల్లో చిన్న చిన్న వేషాలు వేశాడు. షంషేర్ అనే హిందీ చిత్రంలో అడ్డ యోధునిగా అజిత్‌సింగ్ బుకు అయినాడు.

ఈ చిత్రానికి బాబూ భాయి మిస్త్రీ దర్శకుడు. ఈ చిత్రానికి యింకొక ఆకర్షణ వృద్ధ రాజ కపూర్, షేకు ముక్తార్ తిరువురూ ఉండటం.

జీవన్, హెలన్‌లు కూడా నటిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే కానున్నది.

టైమ్ బాంబు అనే మరో చిత్రంలో కూడా అజిత్‌సింగ్ కథానాయకుడు. దీనిలో తివారీ విజన్. అజిత్‌సింగ్ తండ్రి దారాసింగ్‌కీ, రణ ధవాకు కూడా గురువు. అజిత్‌సింగ్ తన తండ్రి హరదాంసింగ్ దగ్గరనే కుస్తీలునేర్చుకున్నాడు.

అజిత్‌సింగ్ 5' అ.ల 11" అం.ల పొడగరి. 260 పౌనుల బరువు ఉంటాడు. రోజుకి మిగతా ఆహారంతో బాటు అజిత్‌సింగ్ పిటరు నర్వర పాలు కూడా లాగుతాడు. ఇవన్నీ ఉన్న అజిత్ వయస్సు 30 సం.లని చెప్పాడు.

'మరపురాని కథ'ల సంధ్యారాణి

మాస్కోలో అంతర్జాతీయ చలన చిత్రత్సవం: 57 దేశాలు పాల్గొనే సూచన

మాస్కో సిటీయల్ యూనియన్ అధ్యక్షుడు ఇక్కడ విడ్తెప్పుడు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనేందుకు ప్రాతిపదికపై దేశాల చలన చిత్ర నిర్మాతలు, నటీనటులు ఈ వారంలో ఇక్కడకు వస్తున్నారు.

ఇది మాస్కోలో జరుగుతున్న ఆయిదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం. జూలై 5 నుంచి 26 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. 57 దేశాలకు చెందిన చిత్రాలు ప్రదర్శింపబడతాయి.

సోఫియా లారెన్, జన్ అలేకు గునెస్, మెయికోబ్స్, మార్సెలో మాస్ట్రాయాని లాంటి ఈ చలన చిత్రోత్సవానికి పాల్గొనబోతున్నారు.

పశ్చిమజర్మనీయా యుద్ధంలో ఇజ్రేల్ ఎల్లప్పుడూ తటస్థకారణంగా బెర్లిన్ ఫిల్మ్, రిజర్వేషన్‌లు రద్దు రావడానికి వ్యతిరేకించారు. వెనిజెర్ ఫిల్మ్ గతంలో చిత్రాల ప్రదర్శనను అరబ్ దేశాలు ఈ మధ్య నిషేధించినవి. అయితే పోటీలో మాత్రం కాకుండా "ది చెమింగ్ అప్ ది మామా, పాల్ ఆఫ్ వండర్ అప్ పన్నీయా వాల్స్" అనే చిత్రాలు మాత్రం ప్రదర్శిస్తారు.

16 మంది సభ్యులు కల "జ్యూరీ"ర్ లెస్లీకారన్, దిమిత్రియో మెయిక్, పోలీ బ్రెట్ సభ్యులు కలరు.

చలనచిత్ర శతమాన అభ్యుదయాన్ని పటిష్టం చేయడానికి, మానవతావాద సిద్ధాంతాల కోసంకృషిచేసే వ్యక్తి, వ్యక్తికీమధ్య పరస్పర అవగాహనను పెంపొందించడానికి ఈ చలన చిత్రోత్సవం తోడ్పడ గలదని తాము ఆశిస్తున్నట్టు ఉత్సవ దర్శకులు వ్లాడిమిర్ జస్కోకోవ్ ప్రజాదా విలేఖరికి తెలిపారు.

చిత్రసమీక్ష :

భామావిజయం

అందమైన సెట్టింగులు, చక్కటి వస్త్రాలు, ప్రాధాన్యతనిచ్చి జాగ్రత్తగా నిర్మాణంతో ఒక ప్రేమ గాథను చక్కని సుందర రూపకల్పనతో శిఖర్ పిక్చర్స్ వారి భామా విజయం.

ఈ కథాన్ని బోధించడానికి ప్రయత్నించిన భూపతిని పంపిన బాబు జయచంద్రుడనే రాక్షసుడు ఆక్రమణం పాంటుతుంది. అదనపు పరిణయమూడి కేళీవిలాసంతో తేలుతుండగా చూచిన సురదానిని వాహిని, జయచంద్రుని, వరించి తనలోకం గొనిపోవాలనుకొంటుంది. వాహిని సర్పరూపంలో జయచంద్రుని కాలు వేస్తుంది. రాజసేవకులు లక్కడకు వచ్చేటప్పటికి జయచంద్రునికుడా కూడా మాయమవుతుంది. వాహిని జయచంద్రుని జేరలోకానికి తీసుకొని వెళుతుంది. కాని వాహిని, ఆమె సోదరి మోహినులు జయచంద్రుని ఆకర్షించలేక పోతారు. తనభార్యను చూడాలని జయచంద్రుడు పట్టు బడతాడు. సురకన్యలు ఒక రాత్రి భామను తీసుకొని వచ్చి జయచంద్రుని వద్ద విడుస్తారు. అలేయి ఆ దంపతులు అద్భుతం సేవించి తనవాహినుల తెలియాడతారు. ఉదయాన్నే భామను స్వస్థంలో విడిచి వస్తారు సురకన్యలు. జయచంద్రుని స్మరణ పోగొట్టి మోహిని తన వశం చేసుకుంటుంది. భూలోకంలో భామ గర్భంధరిస్తుంది. విషయం తెలియనిరాజు కృద్ధుడై పరగణదండన విధిస్తాడుభామకు. అద్భుతం సేవించిన భామ కత్తివేటుకు చావదు. ఒక కోయ గూడానికి చేరి అక్కడ ప్రసవించి మగబిడ్డనుకంటుంది. కోయగూడెంలో ఆమె పైన కన్ను వేస్తాడు బిడ్డను, తల్లిని వేరుచేస్తాడు. భామను చెరబట్టి ప్రయత్నిస్తే, ఆమె తప్పించుకొని మరో దేశంపారిపోతుంది. అక్కడ ఒక వేశ్య ఆమెను చేరదీస్తుంది. బాబు బిడ్డను కాళీమాత ఆవుగ్రహించి ఉద యా ర్కు సు హో రాజుకు అప్పగిస్తుంది. ఉదయార్కుడు హోతాపి వారసుడుగా బాలార్కుడు సకల విద్యలునేర్చి తరుణవయస్కుడవుతాడు. ఒకనాడు సుందర్భ వశాత్తు భామను చూచి, ఆమెను చేరదీసిన వారకాంత ఇంటికి వెడతాడు. బిడ్డను తల్లి గుర్తిస్తుంది. ఆమెలో తల్లిప్రేమ బెల్లుబికి, చనుబాలధారబాలార్కునిపైచిందడంతోఅతడు గిరుక్కున తిరిగి వెళ్ళిపోతాడు. వేశ్యఇంట తనను కుమారుడు చూడడం ఇష్టంలేక భామ అక్కడ నుంచి పారిపోతుంది. సురలో కలో జయచంద్రుడికి స్ఫురణ వస్తుంది. భామపై ఆతనికిగల ప్రేమను అర్థంచేసుకొన్న వాహిని అతనిని భూలోకంపంపివేస్తుంది. ఇంటికి వచ్చిన జయచంద్రుడు విషయం అంతా తెలుసుకొని భామకోసం బయలు దేరతాడు. బాలార్కుడు కూడా తల్లికోసంగాలిస్తాడు. చివరకు చల్లలమ్మిభామ వారికికనిపిస్తుంది. ఒకరినొకరు గుర్తువడతారు. అంతా కలుసుకుంటారు.

ఈ కథను రసవత్తరంగా, పర్యజనరంజకంగాతెరపై ప్రదర్శింప చేయటంలో దర్శకుడుగా సి. పుల్లయ్య, ఛాయాగ్రహకుడుగా శ్రీ రవికాంత్, శ్రీ సోమశేఖర్ స్క్రీన్‌ప్లేలో ప్రతిభ చూపారు. జయచంద్రుడుగా రామారావు, భామగా దేవిక చక్కగా నటించారు. ఎస్. వరలక్ష్మి, ఎల్. విజయలక్ష్మి, విజయనిర్మల, గిరిజ, రేలంగి, ముక్కామల ప్రభృతులు కూడా తమ పాత్రలు బాగా పోషించారు. టి. వి. రాజు సంగీతం కర్ణపేయంగా వుంది. "జోహాయువరాణి", "రెండు చందమామలు" అన్న పాటలు ప్రచారంలోనికి రావచ్చును.

ఈ భామా విజయం చిత్ర నిర్మాతలు సోమశేఖర్, రాధాకృష్ణ. విడుదల రాయల్ ఫిల్మ్స్.

—గాంధీ

నిర్మాత కుంగదీసే అదనపు పద్దులు: శాంతారాం విజ్ఞప్తి

ఫిలింపరిశ్రమపై సహారాష్ట్ర ప్రభుత్వం అదనంగా వేయదలచుకున్న పన్నును నిలుపు చేయమని మహారాష్ట్ర ప్రభుత్వానికి ఫిలిం ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధ్యక్షుడు శ్రీ శాంతారాం కోరాడు. ఈ పన్నులు పడితే యిక పరిశ్రమ తలఎత్తలేదని, దితికిపోతుందని శ్రీ శాంతారాం వివరించాడు.

"నిర్మాత అనేకరకాల పన్నులతో నత్తమత మయిపోతున్నాడని యీ ప్రఖ్యాత దర్శక నిర్మాత యిటీవల విలేకరులు సమావేశంలో అన్నారు. ప్రేక్షకుడిపై దానిలో 65 శాతం దాకా ప్రభుత్వమే వసూలుచేయడం దారుణమని అయన అన్నారు. దోపిడీచేస్తున్న కడుతున్నది సామాన్య ప్రేక్షకుడే గనుక అందుకు గాను ప్రేక్షకుడే అంటోపనిచేయాలి" అని శాంతారాం అన్నాడు.

ఈ సమావేశంలో శ్రీ రాజకపూర్ కూడా మాట్లాడుతూ, యీ సారి రాయ ప్రభుత్వానికి చేస్తున్న విజ్ఞప్తి రక్షణయని వేడే అర్థనాదంలాంటిదిని అన్నాడు.

ఖామ నిధికి సినీ తారల పర్యటన

అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన బొంబాయినుంచి ప్రఖ్యాత నటీనటులు, సంగీత దర్శకులు బోలపూర్, జైపూర్‌లలో పర్యటించి బిహార్ క్షామనిధికి సైకం వసూలు చేయాలని అనుకుంటున్నారు.

'పూలరంగడు'లో జమున, చలం

మహిళలు తీసే చిత్రానికి శ్రీమతి సావిత్రి దర్శకత్వం

ప్రఖ్యాత తెలుగు నటి శ్రీమతి సావిత్రి త్వరలోనే చిత్ర దర్శకురాలు కాబోతోంది. శ్రీ మహాపికర్స్ వారు తెలుగులో నిర్మించబోయే తొలి చిత్రానికి శ్రీమతి సావిత్రి దర్శకత్వం వహిస్తారు. చిత్ర నిర్మాణ సంస్థ సేరుకు తగ్గట్టుగానే నిర్మాతలందరూ కూడా మహిళలే కావడం మరొక విశేషం.

"ఈ బాధ్యతను తీసుకోవలసిందిగా నన్ను మిత్రులు ఎంతో ఒత్తిడి చేశారు. మిత్రుల అభిమానంతో, దీనిలో నా బాధ్యతను విజయవంతంగా నెరవేర్చగలననే విశ్వాసం వుంది." అన్నది శ్రీమతి సావిత్రి.

చిత్రం కథను యింకా నిర్ణయించలేదు. నవలా రచయిత్రి వికాలాక్షి వ్రాసిన మూడు కథల్లో బహుశా ఒక దానిని ఎన్నుకొంటారు కథా నిర్ణయం జరిగిన తర్వాతనే నటీ నటుల నిర్ణయం జరుగుతుంది. యిప్పటి మామూలు ప్రకారం సావిత్రి ఏ పాత్రధారి చేయబోయేదీ తెలుస్తోంది. శ్రీమతి సావిత్రికి పి.లీల సహాయపడుతోంది. ఆవిడే చిత్రానికి సంగీతాన్ని సమకూర్చుతుంది.

నుద్రాయిలో స్టుడియోలలో ఒక దానిలో షూటింగ్ జరుగుతుంది.

'లక్ష్మీనివాసం'లో రామ్మోహన్, భారతి

★ చలన చిత్ర వార్తలు ★

మధు పిక్చర్స్

మధుపిక్చర్స్‌వారు నిర్మించనున్న సాంఘిక చిత్రం ఘాటింగు ఈ నెల 6 నుంచి హైదరాబాద్ శ్రీ సారగి స్టుడియోలో ఆరంభమవుతున్నది. నాగేశ్వరరావు, జానకి, కాంచన, కృష్ణ, విజయ నిర్మల, గుమ్మడి, గీతాంజలి, చంద్రమోహన్, చలం, విజయశ్రీ, కనకదుర్గ, అల్లురామలింగయ్య, హేమలత ముఖ్యభూమికలు పోషించే ఈ చిత్రానికి గత నెల మూడవ వారంలో విజయా గార్డెన్స్‌లో మూడు పాటలు రికార్డు చేశారు. ఒకటి ఆరుద్ర, మిగిలిన రెండూ సి. నారాయణరెడ్డి వ్రాశారు. సంభాషణలు: ఆత్రేయ, సంగీతం : కోదండపాణి కళ : కృష్ణారావు, సూరన్న, కెమెరా : సెల్వరాజు. నృత్యం : చిన్ని సదన్, కూర్పు : ఎస్. ఎస్. ప్రకాశం, దర్శకుడు : వి. మధుసూదనరావు, నిర్మాత : పి. పట్లికార్జునరావు.

గొప్పవారి గోత్రాలు

రాజకుమార్ యువకుడు చిత్రకారుడు తన ప్రతిభకు తగిన అవకాశంకోసం ఎదురు చూసే ఆశాజీవి. అతని శక్తి సామర్థ్యాలను గుర్తించిన కొందరు పెద్ద మనుషులు తమ స్వార్థప్రయోజనాలకోసం సంఘ విద్రోహ కుట్రలకు అతన్ని వినియోగించుకొంటారు. రాధ పేద కుటుంబంలో పుట్టినా మనసు గొప్పది. అనుకోకుండా రాజకుమార్‌తో కలయిక ఏర్పడింది. కనులూ కనులూ కలిశాయి. అతను ఎంతటి నీచత్వపు పరిస్థితుల్లో ఇరుక్కున్నాడో ఆమె అర్థంచేసుకున్నది. ఎలాంటి నీచత్వంలో వున్నాడో చెప్పి చెప్పి అతనిలో మార్పు తీసుకు వస్తుంది రాధ. రాధగా ఈ చిత్రంలో కుమారి ఇందిర, శేషగిరిరావు రాజకుమార్‌గాను నటిస్తున్నారు. కథ : వేణు, రచన : అనిపెట్టి సంగీతం : బ్రహ్మానంద్ (రవి) కెమెరా : అన్నయ్య, కళ : రంగారావు, దర్శకుడు : ఏ. యల్. అప్పారావు.

అసాధ్యుడు

టైగర్ ప్రొడక్షన్స్‌వారి "అసాధ్యుడు" మూడవ షూటింగు షెడ్యూలు ఈ 15 నుంచి వాహినిలో ప్రారంభిస్తున్నారు. కృష్ణ, కె. ఆర్. విజయ ప్రధాన భూమికలు పోషిస్తున్న ఈ చిత్రంలో సంధ్యారాణి, రాజకృష్ణ, నెల్లూరి కాంతారావు, చలం, వాణిశ్రీ, శశిరేఖ, ఉదయలక్ష్మి, చదలవాడ కనకం, ముక్కామల, టి. జి. కమలాదేవి, రాజి కొండలరావు మున్నగువారు నటిస్తున్నారు. రచన : ఆరుద్ర, సంగీతం: టి. చలపతిరావు, పాటలు : ఆరుద్ర, సి. నారాయణరెడ్డి, కెమెరా : వి. యస్. ఆర్. స్వామి, కళ : రాజేంద్రకుమార్, నృత్యం: చిన్నిసదన్, దర్శకుడు : వి. రామచంద్రరావు, కూర్పు : ఎస్. ఎస్. ప్రకాశం, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: జి. వి. యస్. రాజు, నిర్మాతలు : నెల్లూరి కాంతారావు పహిల్వాన్, యస్. హెచ్. హుసేన్. పూర్ణాపిక్చర్స్‌వారు ఈ చిత్రానికి పంపిణీదారులు.

ముగ్గురు మరాఠీలు

శ్రీ జ్యోతి ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "ముగ్గురు మరాఠీలు" జానపద చిత్రం వినస్ స్టుడియోలో త్వరలో గతిన పూర్తవుతున్నది. ఇటీవల నారాయణరెడ్డి వ్రాయగా టి. వి. రాజు సంగీత దర్శకత్వంలో రికార్డు చేసిన రెండుపాటలు రాజశ్రీ, శోభన్‌బాబుల మీద చిత్రీకరణ జరిపారు. ఒకటి గుణశీల, సంగీతపాటలపాల, సుశీల పాడారు. కృష్ణకుమారి, జాలయ్య, రామకృష్ణ, మనోహర్, జ్యోతి, గమ్మడి, జి. వరలక్ష్మి, పద్మనాభం ఇతర ముఖ్య తారాగణం. జయరాం అనే నూతన హాస్య నటుడు ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నారు. నిర్మాతలు నటుడు మాటి కోటయ్య చౌదరి, గుడిపూడి కృష్ణస్వామి, రచన : వి. ఎల్. ఎన్. ఆచార్య, కెమెరా : కె. జానకిరాం, కళ : నాలి, కూర్పు: పీరన్న, దర్శకుడు : పి. పాండురంగారావు,

బెర్లిన్‌లో భారత చిత్రానికి బహుమానం

బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ చిత్రోత్సవంలో ఉత్తమ సంస్కృత చిత్రంగా భారతీయ చిత్రం "త్రూ ది, అయిగ్ అస్ ఎ పెయింటర్" అనే చిత్రానికి బహుమానం వచ్చింది. ఈ చిత్రానికి ఎం.ఎస్. సత్యయిన్ నిర్మాత.

ఏ. వి. సుబ్బారావు, ఏ. ఎల్. నారాయణ, మద్దాలి కృష్ణమూర్తి, మాస్టర్ బాబు, దేవిక, కాంచన, సుకన్య, 'హేమలత, రుక్మిణీదేవి, విజయశ్రీ, జ్యోతి, నవీన దేవి గార్లతో పాటు గద్దె, జలరామ్, జయకృష్ణ, ఎలక్షరామిరెడ్డి, తిరపతిరెడ్డి, సుబ్బారావు, రంగప్పకు, సురేంద్రనాథ్ లాంటి కొత్త వారూ యిందులో నటిస్తున్నారు. భారతశ్రీ బిరుదు పొందిన శ్రీ అల్లూరి జగన్నాథరావు యిందులో తొలిసారిగా ప్రేక్షకులకు పరిచయం అవుతున్నారు. ప్రముఖ నటుడు శ్రీ యస్. టి. రామారావు గారి కుమారుల్లో ఒకరైన చిరంజీవి పాలకృష్ణ యీ చిత్రంలో బాలకృష్ణునిగా నటిస్తున్నారు. కృష్ణకుమారి, ఎల్. విజయలక్ష్మి, శ్రీరంజని, సంధ్యారాణి, యస్. వరలక్ష్మి, భానుమతి అతిథి నటులుగా పాల్గొంటున్నారు.

రచన : సముద్రాల రాఘవాచార్య, సంగీతం : టి. వి. రాజు, కళ : బోళే, వస్త్రాలు : వెంకట్ పనసర్కియ, కూర్పు: కందస్వామి, కెమెరా : అబ్బులు, గుర్తుకుడు : కె. కామేశ్వరరావు, నిర్మాత : ఆట్మూరి సుందరీ కాళ్ళయ్య.

జీవితాలు-జూదరాలు

తోడు, "పుత్రకామేష్టి పద్మతోరణం"చిత్రం నిర్మించిన శ్రీ తోట కృష్ణమూర్తి యిప్పుడు సీమాంధ్ర పిక్చర్స్ పేట ఏలోక చక్కని సాంఘిక చిత్రాన్ని నిర్మించి ఏర్పాట్లు చేస్తున్నారు. మాటలు, పాటలు : తాడ్రశ్రీ, కెమెరా : ఆర్. వి. ఎస్. కృష్ణ నిర్వహించనున్న యీ చిత్రానికి కదకుడు, దర్శకుడు బి. వి. ప్రసాద్, అదికర సంగీతం కవి పాటలను, నటీ నటులను ఎన్నుకొని త్వరలో షెడ్యూలు వెల్లనున్నారు.

—మోహన్ కుమార్

హిందీ చిత్రంలో అపర్ణ

ప్రఖ్యాతరాయ్ "తీన్‌కన్య"లో నటించిన జాంటిబెనర్జీ అపర్ణాదాస్‌గుప్తా యిప్పుడు హిందీ చిత్రాలలో నటిస్తోంది.

విజయ మూవీస్‌వారి "విశ్వాస్"లో అపర్ణ నాయిక పాత్రను ధరిస్తోంది. జితేంద్ర నాయకుడుగావున్న యీ చిత్రానికి దర్శకుడు కేదర్‌శర్మ.



"సాక్షి"లో విజయ నిర్మల, కృష్ణ

సమితి నిర్ణయంపట్ల అరబ్‌ల అసంతృప్తి

ఇజ్రేల్‌తో రాజీకి విముఖత: సమితి అమెరికాకు లొంగిపోయిందని విమర్శ

కైరో, జులై 6:

అరబ్ భూభాగాలనుంచి ఇజ్రేల్ తమ సైన్యాలను వేషరతుగా వెంటనే ఉపసంహరించాలని విబంధరాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని సమితి సర్వ ప్రతినిధిసభ తిరస్కరించడం అరబ్ దేశాల రాజధానులలో తీవ్ర అసంతృప్తి కలగించినదనీ, ఇజ్రేల్‌తో రాజీ సంప్రతింపులకు అరబ్బులు సుతరాము అంగీకరించే స్థితిలో లేరని పి. టి. ఐ. విలేఖరి విలీ ఫ్రెడ్ లాజరస్ వ్రాస్తున్నాడు.

విబంధ రాజ్యాల తీర్మానాన్ని వ్యతిరేకించ కలదని ఒక ప్రముఖ కైరో పత్రిక వెల్లడించినదనీ, లేదా పోటింగులో పాల్గొనుచున్నదని చెప్పు. ఆఫ్రో-ఆసియన్ దేశాలపై ఆమెరికా ఒత్తిడి లేదంటున్న ఈజిప్టు, సిరియాల వైఖరి మరింత బిగుసుకుకున్నదని తెలియవచ్చింది.

అరబ్—ఇజ్రేల్ యుద్ధం సందర్భంలో అధికారంనుంచి నాసర్‌ను కూలద్రోయాలన్న అమెరికన్ల ప్రధాన లక్ష్యం నెరవేరనందుకు, విబంధ రాజ్యాల తీర్మానాన్ని వోడ గొట్టాలని అమెరికా శతధా ప్రయత్నించినట్లు అరబ్బులు భావిస్తున్నారు.

అకాబా సమస్యను అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడానికి రాను సిద్ధంగా వున్నానని నాసర్ ఆనేకసార్లు ప్రకటించి వున్నందున, ఈ జలసంధిని మూసివేయడం వల్లనే యుద్ధం సంభవించిందని పాశ్చాత్యులు చేస్తున్న వాదం విజం కాదని కైరో అధికార వర్గాలవారు అంటున్నారు.

ఇటీలి ఉతాంట్ కైరో వచ్చినప్పుడు నాసర్ ఈ విషయాన్నే పునరుద్ఘాటించారు. సమితిలో ఈజిప్టు ప్రతినిధి డాక్టర్ ఫాతీ అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్కుతో కలుసుకున్నప్పుడు కూడా నాసర్ ప్రతిపాదనను వివరించారు. కాబట్టి పాశ్చాత్యుల వాదానికి అర్థంలేదని ఇక్కడి అధికార వర్గాల వారు చెబుతున్నారు.

ఇదిలా వుండగా పశ్చిమాసియా సమస్యపై అరబ్బులను బలపరుస్తున్నామని ప్రకటించిన కొన్ని ఆఫ్రికన్ దేశాలు సమితిలో అమెరికా ఒత్తిడికి లొంగిపోవడాన్ని ఈజిప్టు పత్రికలు గర్హించాయి.

సమితిలో ఇథియోపియా తీసుకున్న వైఖరికి చిరసనగా అడిస్ అబాబాలో వున్న ఆఫ్రికన్ రాజ్యాల సంఘభాగ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని అక్కడనుంచి తరలించేలా చేయ సమితిలో అధిక సంఖ్యాకులు ఇజ్రేల్ పక్షం వహించడం అన్ని సమితిలో విబంధ రాజ్యాల అధికార వర్గాలవారు గట్టిగా అభిప్రాయపడుతున్నారని ఆల్జీరియా అధికార వార్త సంస్థ తెలియ జేసింది.

విబంధ రాజ్యాల తీర్మానాన్ని ఆమోదించడంలో సమితి సర్వ ప్రతినిధి సభ విఫలమైనందున ప్రమాదకర సంస్థ ఎంత బలీయమనేదానిలో రుజువైనదనీ ఈ వార్త సంస్థ వ్యాఖ్యానించింది.

"అంతర్జాతీయ సంబంధాలు ఇంతటిదుర్గతి పట్టడం రాలేదు. సమితి తన నిర్దేశిత సూత్రాలను, ఆదర్శాలను తారుమారుగా ఉల్లంఘించింది. అంతర్జాతీయ సంబంధాలలో సామ్రాజ్యవాదాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నాలకు సమితి లొంగిపోతున్నది" అని సిరియా పేపరు వ్యాఖ్యానించింది.

అరబ్ లీగ్ విజ్ఞప్తి

అమెరికా సామ్రాజ్యవాదం స్థాపించినట్టి ఐక్యరాజ్య సమితిపట్ల అరబ్ రాజ్యాలు, సిటి పిల్చిదేశాలు తమ నైతికతను పునఃపరిశీలించుకోవాలని అరబ్‌లీగ్ అధికారి ఒకరు నిన్న నొక్కి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సమితిలో పారసారథి ప్రసంగం

ఐక్యరాజ్యసమితి, జులై 6: పశ్చిమాసియా సంక్షోభానికి సంబంధించిన ఏ మార్గన్నైనా చర్చించడానికి ముందు అరబ్ భూభాగాల నుంచి ఇజ్రేల్ వైదొలగాలని చెబుతున్న సమితి సర్వప్రతినిధి సభలో భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి ఉద్ఘాటించారు.

విబంధ రాజ్యాల తీర్మానం,లాటిన్ అమెరికా తీర్మానం పోటింగుకు పెట్టడానికిముందు ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరతలు నెలకొనాలంటే సమస్య చర్యగా ఇజ్రేల్ సైన్యాలు అరబ్ భూభాగాలనుంచి వైదొలగాలని ఆయన పునరుద్ఘాటించారు.

సర్వ ప్రతిని సభ ఇందుకు అంగీకరిస్తే ఆ తర్వాత సమస్యలను భద్రతామండలి పరిశీలించవచ్చునని మూడిచారు.

లాటిన్ అమెరికా తీర్మానాన్ని బలపరిస్తే అనేక చిక్కులు ఉత్పన్నం కాగలవని హెచ్చరించారు.

జులై 13 న సర్వ ప్రతినిధిసభ వాయిదా

సమితి సర్వ ప్రతినిధిసభ ప్రత్యేక సమావేశం వారం రోజులవరకు వాయిదాపడింది. జులై 13 న తిరిగి సమావేశమవుతుంది.

రాజీ రిష్కారానికి ఫిన్లేండ్ కృషి

హెల్సింకి, జులై 6: పశ్చిమాసియా సమస్యపై రాజీరిష్కారాన్ని సాధించేందుకు ఐక్యరాజ్యసమితిలో స్వీడన్, ఫిన్లేండ్ ప్రతినిధివర్గాలు ప్రయత్నిస్తున్నవని ఫిన్లేండ్ విదేశాంగమంత్రిత్వశాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

తమ రాజీ పరిష్కార ప్రతిపాదనలను వెల్లడించకపోయినప్పటికీ, తమ ప్రతినిధి వర్గం ప్రయత్నాలకు సంబంధించిన నివేదికను చేటి ఉదయం ప్రకటిస్తామని విదేశాంగశాఖ తెలియజేసింది.

సమితి సర్వప్రతినిధి సభ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పన్వారు ఆభ్యర్థనపై డెన్మార్క్, ఫిన్లేండ్ ప్రతినిధులు మొట్టమొదటి నుంచి తమ సంప్రతింపులు ప్రారంభించారు. వివిధ పక్షాలతో వారి చర్చలు ఇంకా పూర్తికాలేదు.

14 భాషల్లో యు.పి.ఎస్.సి పరీక్షల నిర్వహణ పథకం

త్వరలో ప్రభుత్వానికి సమర్పణ: సహాయ మంత్రి శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, జులై 5: కేంద్ర సర్వీసుల పోటీ పరీక్షలను 14 భారతీయ భాషలలో ఏ లేదేమంది నిర్వహించడానికి వీలు కలుగేలా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ భారత ప్రభుత్వానికి త్వరలో తెలియజేయగలదని చేయ లోకసభలో దేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి.సి. శుక్లా పేర్కొన్నారు.

దేశ వ్యవహారాలశాఖ పద్దుపై జరుగుతున్న చర్చకు సమాధానమిస్తూ చర్చలో శ్రీ శుక్లా జోక్యం చేసుకుని ప్రసంగించారు.

రైల్వేలు, రక్షణ, గూడచారి శాఖలపై పరిశీలక సంఘాలను పరిపాలనా సంస్కరణల విచారణ సంఘం నియమించిందని శ్రీ శుక్లా చెబుతూ, విదేశ వ్యవహారాల శాఖను గూర్చి ఎస్.ఆర్. పిళ్లై సంఘం సమీక్ష జరిపింది కాబట్టి, పరిపాలనా సంస్కరణల సంఘం ఆ విషయంలో ఇంతవరకు జోక్యం చేసుకోవలదని అన్నారు. పరిపాలనా సంస్కరణల సంఘం 19 పరిశీలక సంఘాలను నియమించింది. వీటిలో 10 సంఘాలు తమ నివేదికలను ఇదివరకే సమర్పించాయి.

ప్రజల ఇబ్బందులను తొలగించే పద్ధతులను గురించి, రాజకీయ నాయకులు, అధికారులపై వచ్చిన అభియోగాలను విచారించటం గురించి పరిపాలనా సంస్కరణల సంఘం ఒక నివేదిక సమర్పించింది. లోకపాల్ లోకాయుక్తలను ఏర్పాటుచేయాలని పరిపాలనా సంస్కరణ సంఘం సిఫార్సుచేసిందని శ్రీ శుక్లా అన్నారు.

వీటిని కేంద్రప్రభుత్వం అంగీకరించిందని ఆయన చెబుతూ, అయితే వీటి ప్రభావం రాష్ట్రాలపైకూడా ఉంటుంది కాబట్టి ఈ విషయంపై రాష్ట్రాల అభిప్రాయాలుకూడా సేకరించబడుతున్నట్లు తెలియజేశారు. ఇంతవరకు చాలా రాష్ట్రాలు తమతమ అభిప్రాయాలు తెలియజేశాయి. జమ్ము, కాశ్మీర్, కేరళ, గుజరాత్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, నాగభూమి రాష్ట్రాలనుండి సమాధానాలు అందలేవని ఆయన వెల్లడించారు.

మద్యనిషేధం పంచి విధానమని ఆయన అంగీకరించారు. రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలకు కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉన్నది. అయితే మద్యనిషేధాన్ని అమలుచేయటం ద్వారా కొంత ఆదాయం పోగొట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులకు లోనవుతున్నాయి. మూడవ ప్రణాళికాకాలంలో రాష్ట్రాలు మద్యనిషేధంద్వారా నష్టపోయిన ఆదాయంలో సగం భాగం కేంద్రం భరించింది. భారతదేశమంతటా ఒకేరకమైన మద్యనిషేధ విధానాన్ని అమలుచేయాలని కేంద్రప్రభుత్వం భావించింది.

మద్యనిషేధంపై ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచనలో పడ్డాయి. మద్య నిషేధంలో వారికి నమ్మకం లేకపోవటం ఇందుకు కారణంకాదు. ఆర్థికపరమైన ఇబ్బందులవలనే అవి ఈ విధానాన్ని కొంత మార్పు చేయాలని భావిస్తున్నాయి. తాము నష్టపడిన మొత్తాన్ని పూర్తిగా కేంద్రం భరిస్తే మద్యనిషేధాన్ని సంపూర్ణంగా అమలుచేయటానికి రాష్ట్రాలు సుముఖంగా ఉన్నాయి. మద్య నిషేధ విధానాన్ని కేంద్రం పూర్తిగా సమర్థిస్తున్నది కాబట్టి రాష్ట్రాలకు సహాయం చేయటానికి నిధులు సేకరించవలసిన అగత్యం ఉన్నదని శ్రీ శుక్లా పేర్కొన్నారు.

హిందీయేతర రాష్ట్రాలవారికి భాషా సమస్యపై త్వరలోనే జరిగే సమావేశంలోనే ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించగలదనికూడా శ్రీ శుక్లా తెలియజేశారు.

ప్రాంతీయ భాషలలోనే విద్యాబోధన జరగాలనీ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు జరపాలన్న సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించింది. పరీక్షలు జరుపుటానికి యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ఒక సూత్రాన్ని రూపొందించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

దేశ వ్యవహారాలశాఖ పద్దుపై జరిగిన చర్చలో భాషా సమస్యపై పద్దులపేజీ నిబంధనపై సభ్యులు పలువురు అభిప్రాయములు వ్యక్తంచేశారు.

శ్రీయుతులు అతుల్ బిహారీ వాజపేయీ (జనసంఘ) ఎస్.సి. చటర్జీ (ఇం) మొదలైనవారు సక్సల్పురీసంఘటనలనుగురించి ప్రస్తావిస్తూ, పశ్చిమ బెంగాల్‌లో జోక్యం చేసుకుని త్వరపడి రాష్ట్రపతి పాలనను విధించడాన్ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సక్సల్పురీలోని సంఘటనలను ఢిల్లీలోని వారు, పశ్చిమ బెంగాల్‌లోని కొందరూ కల్పించి చెబుతున్నారని తమ ప్రసంగంలో శ్రీ ఎస్. సి. చటర్జీ (ఇం) అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కూలద్రోయటమే వీరి లక్ష్యం. అయితే అది ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా జరిగే పెద్ద ప్రమాదమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

సక్సల్పురీలో హింస, చట్ట వ్యతిరేక చర్యలు ఆందోళనను కలిగిస్తున్నవని ఆయన అంగీకరించారు. తీవ్రవాదులు లొంగిపోవాలనే నిర్ణయంతో గడువుపెట్టిపోయింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్య తీసుకోవలసి. సక్సల్పురీలో జరుగుతున్న దుష్కృత్యాలనూ, తీవ్రవిప్లవ చట్ట వ్యతిరేక వాతావరణాన్ని రాష్ట్ర మంత్రులు శ్రీ హరే కృష్ణ కోనార్, శ్రీ జ్యోతిబాసు ఖండించటం శుభ సూచకం. వారు ముఖ్యమంత్రికి అండగా నిలిచినట్లయితే అటు కేంద్రం జోక్యం చేసుకోవలసరుగదని శ్రీ చటర్జీ అన్నారు. సక్సల్పురీ పరిస్థితిని చక్కదిద్దేటప్పుడు భూమిలేని ప్రజల సమస్యను తీర్చటానికి ముఖ్యమంత్రి కృషి చేయాలని ఆయన కోరారు.

పెరవో అనేది ప్రమాదభరితమైన సిద్ధాంతం. దీనికి స్వస్తి చెప్పక పోయినట్లయితే పశ్చిమ బెంగాల్‌నుండి పెట్టుబడులు పునరాలోచనకుదుతాయి. అని ఆయన హెచ్చరించారు.

పశ్చిమ బెంగాల్‌లో ముఖ్య సమస్య సక్సల్పురీకాదు. అసలు సమస్య అటవీ ముఖ్య సమస్య రాష్ట్ర ప్రభుత్వం ధాన్య సేకరణను సక్రమంగా జరుపలేదు. రాష్ట్రాలకు అనవరమైన అధికారాన్ని కేంద్రం సమకూర్చలేదు అని ఆయన విమర్శించారు.

దేశ సమైక్యతకు ప్రమాదం కలిగించే దోరణి ప్రమాదభరితమైనదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వెంకట సుబ్బయ్య హెచ్చరించారు. రోజుగార్డ్ దోరణిలో డి. ఎం. కె. పార్టీ ఒక అధ్యయనకు దారాన్ని నిర్మించటం ప్రమాదకరమని ఆయన అన్నారు. దేశ సమైక్యత, సార్వభౌమాధికారం ఎట్టి కష్టాలు ఎదురైనా అయినా నిలబెట్టాలని ఆయన అన్నారు. భాషా సమస్యను ప్రస్తావించి అన్ని వర్గాలకు ఆమోద యోగ్యమైన విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలని కోరారు.

ఇరవై సంవత్సరాలుగా జరిగిన కాంగ్రెసు పాలన ఫలితంగా దేశంలో చట్ట వ్యతిరేకత హెచ్చిందని ఉత్తరప్రదేశ్ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. ఎస్. మంత్రి విమర్శించారు. మంత్రులు, పార్లమెంటు సభ్యులు సీనియర్ అధికారుల చేత అక్రమ చర్యలను చేయిస్తున్నారనీ, అట్లాగే సీనియర్ అధికారులు జూనియర్ అధికారులచేత అక్రమ చర్యలు చేయిస్తున్నారని ఆయన అన్నారు.

పార్లమెంటు సభ్యునిపై పశ్చిమ బెంగాలులో దాడి జరుగటం ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా వున్నాయో తెలుపుతున్నదని డాక్టర్ సుశీలానయ్యర్ తమ ప్రసంగంలో అన్నారు.

హోంగార్డ్స్ ఎటువంటి వుపయోగకర పని కృషి చేయటం లేదు కాబట్టి అదాన్ని రద్దు చేయాలని డి. ఎం. కె. సభ్యుడు శ్రీ అంబుజన్ అన్నారు.

భాషలపై రాష్ట్రపతి 1952,1960లో జారీ చేసిన ఆదేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలు 14 భాషల్లో నిర్వహించాలన్న అంశం లేదని శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి (ఇం) చెబుతూ కాంగ్రెసు రాజ్యవర్గం ఆ పరీక్షలు 14 భాషలలో నిర్వహించాలని తీర్మానించినదే ప్రభుత్వం వెంటనే అంగీకరించిందని దానివలన రాష్ట్రపతి ఆదేశం కంటే, పార్టీ తీర్మానానికే ప్రభుత్వం ఎక్కువగా విలువ నిచ్చిందని అన్నారు.

మద్రాసు, బెంగాల్ రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దటం తాము అంగీకరించజాలమని ఆయన చెబుతూ, హిందీరాష్ట్రాలలో హిందీని అధికారభాషగా చేయడానికిగల అభ్యంతరం ఏమిటో అర్థంకావటంలేదన్నారు.

సక్సల్‌పురీలో సంఘటనలు గూర్చి ఆయన చెబుతూ అచట ఘోరాలు జరుగుతున్నాయనీ, స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్నాయనీ, కేంద్ర ప్రభుత్వం ఉదాసీనత వలన అతి తీవ్రమైన పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరించారు.

సక్సల్పురీ పరిస్థితి భారతి సమైక్యతకే ప్రమాదం అని శ్రీ అతుల్ బిహారీ వాజపేయి తమ ప్రసంగంలో అన్నారు.

సక్సల్పురీలో సమస్య భూమి ఎంపిణి మాత్రమే అయితే అప్పట కంతెనలు కూల్చివేయటం, ప్రజాకోర్టులచే ఒకరికి మరణశిక్షలు విధించబడటం జరగవలసిన అగత్యం లేదు.

సక్సల్పురీలో కేవలం రైతుల ఆందోళన అని శ్రీ డాంగే చెప్పారని శ్రీ వాజపేయ్ పేర్కొంటూ అది సరికాదు అని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించటంలో కేంద్ర ప్రభుత్వం ఎంత మాత్రం తొందర పడరాదని జనసంఘ నాయకుడు అన్నారు.

షేకు అబ్దుల్లా తమ పూర్వ సిద్ధాంతాలకు కట్టుబడి వున్నంతకాలం ఆయనను విడుదల చేయరాదని శ్రీ వాజపేయ్ అన్నారు.

వంశధార ప్రాజెక్టుకు నిధుల కొరత

—లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ, జులై 6: ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయినందుకు నిధుల కొరత కారణంగా ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోకసభలో శ్రీ ఎస్. టి. రంగా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే ఇప్పటి ప్రణాళిక వరకలో ఈ ప్రాజెక్టు పని ప్రారంభమయ్యేటట్లు ఆశ కనుపించే, పర్టీ తీర్మానానికే ప్రభుత్వం ఎక్కువగా విలువ నిచ్చింది అన్నారు.

మద్రాసు, బెంగాల్ రాష్ట్రాలపై హిందీ భాషను రుద్దటం తాము అంగీకరించజాలమని ఆయన చెబుతూ, హిందీరాష్ట్రాలలో హిందీని అధికారభాషగా చేయడానికిగల అభ్యంతరం ఏమిటో అర్థంకావటంలేదన్నారు.

సక్సల్‌పురీలో సంఘటనలు గూర్చి ఆయన చెబుతూ అచట ఘోరాలు జరుగుతున్నాయనీ, స్త్రీలపై అత్యాచారాలు జరుగుతున్నాయనీ, కేంద్ర ప్రభుత్వం ఉదాసీనత వలన అతి తీవ్రమైన పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరించారు.

సక్సల్పురీ పరిస్థితి భారతి సమైక్యతకే ప్రమాదం అని శ్రీ అతుల్ బిహారీ వాజపేయి తమ ప్రసంగంలో అన్నారు.

సక్సల్పురీలో సమస్య భూమి ఎంపిణి మాత్రమే అయితే అప్పట కంతెనలు కూల్చివేయటం, ప్రజాకోర్టులచే ఒకరికి మరణశిక్షలు విధించబడటం జరగవలసిన అగత్యం లేదు.

సక్సల్పురీలో కేవలం రైతుల ఆందోళన అని శ్రీ డాంగే చెప్పారని శ్రీ వాజపేయ్ పేర్కొంటూ అది సరికాదు అని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించటంలో కేంద్ర ప్రభుత్వం ఎంత మాత్రం తొందర పడరాదని జనసంఘ నాయకుడు అన్నారు.

షేకు అబ్దుల్లా తమ పూర్వ సిద్ధాంతాలకు కట్టుబడి వున్నంతకాలం ఆయనను విడుదల చేయరాదని శ్రీ వాజపేయ్ అన్నారు.

నేడే మ్యాట్నీతో గొప్ప ప్రారంభం!

శ్రీ లీలామహల్ .... విజయవాడ
కుమారి .... రాజమండ్రి



లార్జా ప్రొడక్షన్స్ రిలీజు

మీరు వికాసమునకు విచ్చేసినందు ఆదుకోక వసతులు కలిగిన "సూపర్ పూర్ణాకు" దయచేయండి.

SUVARNA

నేడే చూడండి

కృష్ణానినిమా - విజయనగరం
అలంకార్ - విశాఖపట్నం
సరస్వతి పిక్చర్ ప్యాలెస్ - గుంటూరు
అలంకార్ - విజయవాడ

[తరువాతి చిత్రము]

నేడే చూడండి!

విజయవాడ శ్రీశేషమహల్ వైజాగ్ శ్రీసరస్వతీ పిక్చర్ హవ్ ప్యాలెస్



ENGINEERING DEGREES & DIPLOMAS

ఈ క్రింది కోర్సులకు రెగ్యులర్ తరగతులకు, మరియు పోస్టల్ ట్యూషన్‌కు దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. A.M.I.E. (India) Exam Course—బి. ఇ. డిగ్రీకి సమానమైనది. పి. యు. సి. లేదా దీనికి సమానమైన కోర్సు. బి. ఎస్‌సి. మరియు డిప్లొమా హోల్డర్లను స్వీకరించే కోర్సు కలదు.
2. AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE (DAE
3. AUTO-ENGINEERING DIPLOMA COURSE [A.M.I.M.I.] [London]
4. LCE, LME. LEE (మద్రాసు, ఆంధ్రప్రదేశ్) ఫియుక్షనరీకి ట్యూటోరియల్ తరగతులు, ఉద్యోగులకు పార్ట్‌టైమ్ తరగతులు.
5. AGRICULTURAL COURSE (మద్రాసు ప్రభుత్వ పథకం) అన్ని కోర్సులూ పదోతరగతి 11th స్టాండర్డు / S.S.L.C./H.S.C.లో పుత్తిర్ణత పై 2, 3, 5 కోర్సులు ఫెయిలయినవారుకూడా చేరుకోవచ్చును, అదనపు సమాచారం— ప్రాక్టికల్ / బి.సాయిలరీ లిస్టు, పోస్టులు పనిచేసి, టీచర్లు, వ్యవసాయం, యూత్ క్లబ్ లీడర్ వర్కర్ల పిల్లలు కోరినచో ఫీజు.

దరఖాస్తులకు ప్రాస్పెక్టస్ 1 రూ. సం. ఇ. చేయండి

THE PRINCIPAL, MADRAS COLLEGE OF ENGINEERING
97, Swami Naicken Street, Madras-2
పి. జి. దిండుమూరారావు, B.Sc.,B.E.,A.M.I.E(India) ప్రిన్సిపాల్.

(స్థాపితం: 1949)

Printed and Published for Nageswararao Estates (Private) Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada 3 Editar S Sambhu Prasad Phone Vijayawada 5-26& 5667

నాగా సమస్యపై శాంతి చర్చలు కొనసాగింపు

అజ్ఞాత నాయకులకు ఫిజో సలహా

కొహిమా, జులై 6— నాగా సమస్య పరిష్కారాలు కేంద్ర ప్రభుత్వంతో శాంతి సంప్రదింపులు కొనసాగుతుండగా అజ్ఞాత నాగా నాయకులకు నాగ వేర్పాటువాదులకు నాయకుడు శ్రీ ఎ. జడ్. ఫిజో సలహా ఇవ్వబట్టు అజ్ఞాత నాగులలోని అభిప్రాయాలు నిన్న ఇక్కడ పేర్కొన్నారు. ఫిజో లండన్‌లో ఉన్నారు.

అయితే సరిహద్దు ప్రదేశాలు మిషనుల నాగా వేర్పాటువాదుల నాయకులు తమ అనుచరులకు సూచించారు.

ఫిజో సలహాను అజ్ఞాత నాగాలు మన్నిస్తున్నారు.

ఫిజో సలహాపై త్వరలో చర్చలు జరుపుతామని పేర్కొనుచున్నారు.

ప్రత్యేకంగా కోహిమాకు శ్రీమతి ఫిజో తమ సందేశాన్ని పంపారు.

ఆయుధాల స్వాధీనం

కోహిమా, జులై 6—నాగాలు కాల్చి కొంత, జాతులవారుమంచి స్టెన్‌గన్‌లు, రైఫిల్సు మెషీన్లు మందుగుండు సామాగ్రి ఇటీవల స్వాధీనం చేసుకోవడం జరిగింది. పిడిపిలు పిడిస్టర్ సభ్యులు ఉన్నారు.

ఈ లంకాన్ని మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కొయిరాంగ్‌లో నిన్న ఇక్కడ ప్రకటించారు. ఇంఫాల్‌కు 22 కిలోమీటర్లలోగల కుకీ పోలీసు ఆయుధాలను పంపుగడంలు సాయుధాగ్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నాగా, మిజో వేర్పాటువాదులు కొండజాతుల వారి ద్వారా తమ కార్యకలాపాలను ఉధృతం చేయాలన్నట్టు అనుమానం కలుగుతున్నదని మణిపూర్ ముఖ్యమంత్రి అన్నారు. నాగాలుకాని కొండ జాతులవారు గ్రామీణులనుంచి నిర్బంధంగా దబ్బు వసూలు చేస్తున్నారు. వస్తువుల సేకరణ ఏర్పాటుకు తుపాకులు చూపిస్తున్నారు.

ఈ సందర్భంలో పెక్కు అరెస్టులు జరిగాయని దర్యాప్తు సాగుతున్నదని శ్రీ సింగ్ చెప్పారు. మణిపూర్‌లోని శాంతి భద్రతల పరిస్థితిపై దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌తో న్యూ ఢిల్లీలో ఉన్నప్పుడు చర్చించగలనని ఆయన అన్నారు.

ఇర్మా సంవత్సరంలోపు పైనాకుపోయిన అజ్ఞాత నాగాలు 50 మంది నాగాలాండ్ తిరిగి వచ్చారని నాగాలాండ్ ముఖ్యమంత్రి శ్రీ టి. ఎన్. లమంగాయి నిన్న కలకత్తాలో పేర్కొన్నారు.

నాగా సమస్యపై సర్వతోముఖంగా చేయ చూడవలసి ప్రభుత్వం సంసిద్ధంగా వుందన్నారు. తమ కార్యక్రమాన్ని సఫలంకాకపోయినట్టు అజ్ఞాత నాగాలకు తెలియజేయడం ఇవ్వడం జరిగింది. నాగా సమస్యపై శాంతి చర్చలు జరిపేందుకు అజ్ఞాతనాగాలు ఇష్టపడుతున్నారు. శాంతియుత మార్గాలతో సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు.